రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా చేసిన వైసీపీ పాలనను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. ప్రజల ఆశయాల మేరకు నిర్మితమవుతున్న అమరావతికి మోదీ పునాదిరాయి వేయనున్న సభ చారిత్రాత్మకం. తెనాలి నుంచి 400 బస్సుల్లో 20 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశాం.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

శుక్రవారం 02.05.2025

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక -34 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

- ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- పరిశ్రమల ఏర్పాటు ఆలోచనతో రండి... మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుంది
- ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
- నారంపేటతో పాటు మరో 10 ఎంఎస్ఎంఈ పార్కులు వర్చువల్ గా ప్రారంభం
- ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరుపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో మమేకం

ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో

రాష్ట్రం కళకళలాడాలి

ఆత్మకూరు (జర్నలిస్ట్ ఫైల్) : ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం తెలిపారు. మే డే సందర్భంగా నెల్లూరు జిల్లా నారంపేటతో పాటు మరో 10 చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులు ముఖ్యమంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె ప్రతి

2 లో

భక్తుల ప్రాణాలతో ఆటలు...

సింహాచలంలో చందనోత్సవాన్ని చిల్లరగా చూశారు !

ఎడిటర్స్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్): లక్షన్నరమంది భక్తులు తరలొచ్చే పండుగ. సింహాచలం చందనోత్సవం. తిరుమల తర్వాత ఆ స్థాయిలో భక్తజనం పోటెత్తే ఘట్టం. కానీ అంతటి ఉత్సవానికి దేవాదాయశాఖ చేసిన ఏర్పాట్లు ఏవీ పకడ్బందీగా లేవు. భక్తులు వస్తారని ముందుగానే తెలుసు, కానీ బాధ్యత ఉన్న అధికారులు ఒక్కరూ కనిపించలేదు. అనూహ్యంగా ఆలయం పరిసరాల్లో గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడంలో శాశ్వతంగా వీరి నిర్లక్ష్యం బట్టబయలైంది.

ఈవో త్రినాథరావు ఈ ఉత్సవం ఎప్పుడు జరగబోతోందో తెలిసినా, 92 రోజుల సెలవు పెట్టుకుని మార్చిలోనే అమెరికా వెళ్లిపోయారు. ఇది కేవలం అసమర్థత కాదు – ఇది బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఆయన లేని సమయంలో అదనపు బాధ్యతలు వహించాల్సిన అధికారికి మౌలిక అవగాహన కూడా లేకపోవడం, మరో సీనియర్ అధికారిణి ముఖ్య ఉత్సవ అధికారిగా నియమితులై మధ్యలోనే చేతులు పైకెత్తేయడం సింహాచల వ్యవస్థలో మూరిపోయిన కలుషితాన్ని ఎత్తిచూపింది. చివరికి వ్యవస్థలో క్రియాశీలత లేని మరో అధికారి చేతిలో ఉత్సవం వేయడం... ఇది నిర్వీర్యమైన విధానానికి ఉదాహరణ. ఇది ఎలాంటి బాధ్యతారాహిత్యం? ఉత్సవ తేదీ ముందే ఖరారయ్యిందంటే... అలాంటి పుణ్యదినాన ఈవో గల్లంతవడమా? ఆయన సెలవుకు ఆమోదమిచ్చింది ఎవరు? ప్రభుత్వమేనా? లేక

మిగతా 2లో...

ప్రధాని సభకు ఎమ్మెల్సీ ఆలపాటి ఆధ్వర్యంలో భారీ జనసందోహం తరలింపు

- తెనాలిలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- 400 బస్సుల్లో 20 వేల మంది తరలింపు - మంత్రి మండిపల్లి

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర రాజధాని అమరావతి పునఃనిర్మాణానికి ప్రజల మద్దతు వెలసిపోకుండా కొనసాగుతోంది. సీఎం చంద్రబాబు నాయకత్వంలో 175 నియోజకవర్గాల నుంచి ప్రజలు అమరావతికి తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మే 2న అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి ఏర్పాట్లపై గురువారం తెనాలిలో సమీక్ష సమావేశం జరిగింది.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, బీటీ నాయుడు పాల్గొన్నారు. తెనాలి ఆర్టీసీ డిపో, గుంటూరు ప్రాంతీయ కార్యాలయాధికారులు, డిపో మేనేజర్లు, ఇతర రవాణా అధికారులు హాజరయ్యారు.

ప్రత్యేక బస్సులు, అదనపు సర్వీసులు : మంత్రి మండిపల్లి మాట్లాడుతూ... "రైతుల కలల అమరావతి ఇప్పుడు నిజం కాబోతుంది.

మిగతా 3లో...

ఆత్మకూరులో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ

గిరిజనులతో మమేకం



ఆత్మకూరు (జర్నలిస్ట్ ఫైల్) : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎస్టీ కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకొని తక్షణమే అధికారులకు దిశానిర్దేశం చేశారు. గిరిజన కాలనీలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన సీఎం... వితంతు సుస్మిత అనే గిరిజన యువతి ఇంటికెళ్లి ఆమెకు స్వయంగా పింఛన్ అందించారు.

మిగతా 3లో...

తాగునీటి సవాళ్లపై

సంసిద్ధంగా ఉండాలి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : వేసవిలో ఎదురయ్యే తాగునీటి సరఫరా సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి స్థాయి సంసిద్ధతతో ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని తెలిపారు.

మిగతా 3లో...

అమరావతికి కేంద్రం నుంచి

పూర్తి మద్దతు

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

మిగతా 2లో...

బాలికల భవిష్యత్ దృష్ట్యా

'కిశోరి వికాసం'

- వేసవి సెలవుల్లో బాలికలకు 12 అంశాలపై అవగాహన
- కిశోరి వికాసం' కార్యక్రమం - నేటి నుంచి ప్రారంభం

మిగతా 2లో...

ఉపాధి శ్రామికులకు రూ.30 లక్షల బీమా

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): మేడే. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కార్మికుల గురించి గొప్పగా మాట్లాడారు. శ్రామికులు లేనిదే.. దేశ నిర్మాణమే లేదని పవన్‌కల్యాణ్ అన్నారు. నేడు మేడే సందర్భంగా గుంటూరు మంగళగిరి సి.కె కన్వెషన్ హాలులో జరిగిన మేడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రామికులతో పవన్‌కల్యాణ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కార్మిక దినోత్సవం నుంచి కూలీలు కాదు ఉపాధి శ్రామికులు అని పిలుస్తాం. శ్రామికుల మాటలు వింటుంటే నాకు ఎంతో ఆనందం కలిగింది. మేము కూడా నా చిన్నప్పుడు 3 ఎకరాలు అమ్ముకున్నాం. పాతికేళ్ల క్రితం 8 ఎకరాలు కొనుక్కున్నా. కండ కరిగించే వాళ్లు లేకపోతే గ్రీన్ రివల్యూషన్స్ రావు.

మిగతా 3లో...

కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఇబ్రహీంపట్నం (జర్నలిస్ట్ ఫైల్) : కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు.

మిగతా 3లో...

గ్రామీణ ప్రాంతాల రహదారుల

అభివృద్ధికి రూ. 400 కోట్లు

- ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులు
- నాబార్డు కింద గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ. 400 కోట్లతో 192 పనులు
- నాబార్డు నిధుల కింద 1246 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధి
- ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దాం
- రాష్ట్రంలో సీ కేటగిరీ కింద రూ. 600 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం..
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

3లో...

ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్ సెక్రటరీ విజయానంద్

•వివరాలు 2 లో

ప్రధానమంత్రి అమరావతి

పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తి

సభావేదిక వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్ష

రాష్ట్రంలో ఆయుష్ రంగంలో మెడికల్

టూరిజానికి మంచి అవకాశాలు

- భారతీయ, ఆధునిక వైద్య విధానాల మేళవింపుతో సమీకృత ఆసుపత్రుల ఏర్పాటులో పెట్టుబడులకు అవకాశం
- ఆయుష్‌కు ప్రధాని మోడీ చేయూతనిస్తే... జగన్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- రాష్ట్రంలో ఆయుష్ రంగం పునరుజ్జీవనానికి కృషి చేస్తున్నాం
- ఆయుష్‌పై జాతీయ సదస్సులో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

మిగతా 3లో...

ఇన్‌చార్జ్‌ల పాలనతో చిగురుటాకులా దేవదాయ శాఖ

● దేవదాయ శాఖలో ఇన్‌చార్జ్‌ల రాజ్యం - ఎవరికి లాభం?

తెలుగు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిలయమైన దేవాలయాల పరిపాలనను నడిపే దేవదాయ శాఖ ప్రస్తుతం అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లో నడుస్తోంది. ఈ శాఖలో పూర్తిస్థాయి నియామకాలు లేకపోవడం, ఇన్‌చార్జ్‌ల ఆధీనంగా వ్యవస్థ నడవడం వల్ల దినదిన గండం దాటుతున్న పరిస్థితి ఏర్పడింది. లక్షలాది భక్తుల విశ్వాసం, వేల కోట్ల రూపాయల ఆస్తులు, లక్షల ఎకరాల భూములు ఇవన్నీ ఒక్కొక్కటి ఎంతో జాగ్రత్తగా సంరక్షించాల్సినవే. కానీ అధికారులే లేకపోతే ఎవరు చూస్తారు?

కమిషనర్ స్థాయి నుంచీ ఈవో స్థాయివరకూ - ఇన్‌చార్జ్‌ల పల్లకీ!

ప్రస్తుతం దేవదాయ శాఖ కమిషనర్‌గా ఉన్న రామచంద్ర మోహన్ పూర్తిస్థాయి నియామకంతో రాలేదు. ఆయన అదనపు కమిషనర్-2గా ఉన్న సమయంలోనే ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇదే కాకుండా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి కూడా ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే వ్యక్తి మూడు విభిన్న బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏమి సూచిస్తోంది?

ఇటు సింహాచలం ఆలయానికి కూడా ఇన్‌చార్జ్ ఈవోనే కొనసాగుతున్నారు. అలాగే శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి, అన్నవరం వంటి రాష్ట్ర ప్రముఖ ఆలయాల్లో రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన అధికారులే ఈవో బాధ్యతలు నిర్వహిస్తున్న దుస్థితి నెలకొంది. వీరికి దేవదాయ పరిపాలనపై అనుభవం ఎంత ఉండగలదో? భక్తుల విశ్వాసాన్ని, ఆలయ సంపదను, సంప్రదాయ పరిపాలనను ఎవరు కాపాడాలి?

పూర్తిస్థాయి బాధ్యతలే లేని పాలకులు!

ఇన్‌చార్జ్ అధికారులకు పూర్తి అధికారిక స్వేచ్ఛ ఉండదు. వారు నిర్ణయాల్లో వెనుకడుగు వేస్తారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కలుగుతుంది. భద్రత, నిర్వహణ, ధార్మిక విధుల నిర్వహణ అన్నీ అసంఘటితంగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉపకార్యనిర్వహణాధికారులకు బాధ్యతలు అప్పగించడం వలన అసలే పటిష్టంగా ఉండాల్సిన ఆలయ పాలన మరింత అయోమయంగా మారుతోంది.

ఆర్జేసీ వ్యవస్థలో రిటైర్‌మెంట్లు - భవిష్యత్తు ఖాళీదిశలో

దేవదాయ శాఖలో 11 రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్జేసీ) పోస్టులుండగా, ప్రస్తుతం కేవలం నలుగురే రెగ్యులర్ అధికారులు. వీరిలో ముగ్గురు ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది జనవరిలో పదవీవిరమణ చేయనున్నారు. మిగిలిన ఒకే ఒక్క అధికారి చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే కొనసాగుతున్నారు. ఈ సమయంలో కొత్త నియామకాలు జరగకపోతే ఇంకెంత కాలం ఇన్‌చార్జ్‌లే వ్యవస్థను నడుపుతారన్న ప్రశ్న ప్రభుత్వ ముందుంది.

29 ఏళ్లుగా నోటిఫికేషన్ లేని డిప్యూటీ కమిషనర్ పోస్టులు!

ఇదంతా చూస్తుంటే ప్రభుత్వ పాలనా అలసత్వం బయటపడుతుంది. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో ఏపీపీఎస్సీ ద్వారా వచ్చిన డిప్యూటీ కమిషనర్లే ఇప్పటికీ చివరికి చేరినవారు. ఆ తర్వాత 29 ఏళ్లుగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జరగలేదు. ఇది ఏ శాఖలోనైనా ఊహించలేని పరిస్థితి. ప్రణాళికా లోపమా? ప్రాధాన్యతలో లోపమా? లేక రాజకీయ ఉద్దేశ్యమా?

అంతిమంగా - దేవాలయాల పరిపాలనను భక్తిశ్రద్ధలతో చూడాలి

రాష్ట్రంలోని దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు. అవి సంప్రదాయ బలాదాయకాలు, భక్తి కేంద్రాలు, పర్యాటక సంపద. వాటిని నిర్వహించే శాఖలో ఈ స్థాయిలో అధికారుల కొరత ఉండడం బాధాకరం. ఇన్‌చార్జ్‌లతో వ్యవస్థ నడవదు. ఆలయ పరిపాలన నిర్దిష్టమైన నియమాలతో, పూర్తి అధికారిక సామర్థ్యంతో ఉండాలి. శాశ్వత నియామకాలు కావాలి. పదోన్నతులు వేగవంతం కావాలి. ఏపీపీఎస్సీ ద్వారా నూతన నియామకాలు తప్పనిసరి.

ప్రభుత్వం ఇప్పటికైనా గమనించాలి. కాలయాపన ఎప్పటికీ కుదరదు. ఈ శాఖలో రాజకీయాలకూ చోటుండదు. ప్రజలు, భక్తులు గమనిస్తున్నారు. పాలనలో స్థిరత్వం తెచ్చే బాధ్యత ప్రభుత్వానిదే. భక్తి మంటే నమ్మకం. ఆలయాల పరిపాలన నిష్కళంకంగా ఉండాలి. దేవుని సేవలో రాజకీయం లేదని నిరూపించే అవకాశం ప్రభుత్వానికి ఇప్పటికైనా ఉంది. దేవుని శాఖను గాలికొదిలేస్తే, భక్తుల విశ్వాసం చెరిగిపోతుంది. ఇప్పుడైనా నిద్రలేచి ... దేవదాయ శాఖను గౌరవంతో చూడాలి.

- అజయ్ చంద్ర, ఎడిటర్, జర్నలిస్ట్‌ఫైల్

ఒక్కరికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలతో రాష్ట్రం కళకళలాడాలి

(మొదటి పేజీ తరువాయి)

చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు.

ఇంటికో ఎంట్రెపెన్యూర్‌ని తయారు చేస్తాం : నారంపేటలో ఒక మంచి కార్యక్రకమానికి శ్రీకారం చుట్టాం. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఎవరైనా సరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ మేమే కల్పిస్తాం. ఆనాడు తెలుగువారికి ఒక మహా నగరం ఉండాలి, సంపద రావాలని హైదరాబాద్ ను అభివృద్ధి చేశాం. ఇపుడు అమరావతిని నిర్మిస్తున్నాం. ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో ముఖ్యం. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కుతో మొత్తం రూ. 2,000 కోట్లకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయి. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15,000 ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పేలా చూడటం ద్వారా 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాము.

రైతులూ పారిశ్రామికవేత్తలు కావొచ్చు : 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలి. రైతులూ పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ ఎంఈ పార్కులు పెట్టవచ్చు. అందుకు అవసరమైన అనుమతులు ఇస్తాం. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్ఎంఈ , వంద ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలి.

కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకుంటాం :మన దేశంలో 85 శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారు. అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కేంద్రం నరేగా ద్వారా పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు నేను స్వయంగా చూశాను. మండుటెండలో ఇనుప రాడ్లతో వారు పనిచేస్తారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికుల్లో 56 శాతం మహిళలే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం జెండాలో కార్మికుల కోసం చక్రం పెట్టారు. ఇలా చేసిన ఏకైన రాజకీయ పార్టీ టీడీపీనే.

గత పాలకుల నిర్లక్ష్యంతో కార్మికులు రోడ్డున పడ్డారు :గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్ లో తరలించారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలి. భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది. భవిష్యత్ లో ఆదాయం వస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేస్తే సెల్లార్లకు అనుమతిచ్చాం. లే అవుట్ల రహదారుల కోసం 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించాం. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు గుంటూరు, శ్రీ సిటీలో 100 పడకలు, కర్నూలులో 30 పడకల ఆస్పత్రులు కడుతున్నాము.

పింఛన్ తో పేదల జీవితాల్లో వెలుగులు :మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. ప్రతి రెండున్నర కుటుంబాల్లో ఒకరికి పింఛను ఇస్తున్నాం. కొందరి ఆదాయం

కంటే పింఛనే ఎక్కువగా ఉంటోంది. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్లను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. జూన్ 1 నాటికి వెరిఫికేషన్ పూర్తి చేసి వితంతు పింఛన్లు అందిస్తాం.

ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతి :అమరావతి నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాజధాని మనకు అవసరం, అందులో మేము భాగస్వాములు అవుతామని రైతులు అన్నారు. మేమిచ్చిన భూమి అభివృద్ధి చేసి అందులో కొంత తిరిగి ఇవ్వాలని రైతులు అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అమరావతి నిర్మాణం చేస్తూ ప్రజలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశానిదే . అమరావతిలో కాలేజీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. నేను ఏ ప్రాజెక్టు చేపట్టినా ఏ రైతుకు అన్యాయం జరగనివ్వలేదు. అభివృద్ధి సహించలేని వారి విమర్శలు నేను పట్టించుకోను. పోర్టు, ఎయిర్ పోర్టు , ఇండస్ట్రీ రావడం వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఉద్యోగాలు వస్తాయి.

ఇన్నోవేషన్ హబ్ గా అమరావతి :త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ఆనాడు నేను ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. మంచి ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ని ప్రోత్సహిస్తున్నాను. భవిష్యత్ ఏఐదే. దాన్ని ఉపయోగించుకుంటే జీవితాలు బాగుపడతాయి. ఉత్తరాంధ్రకు విశాఖ కేంద్రంగా గోదావరి జిల్లాలకు రాజమండ్రి కేంద్రంగా, గుంటూరు, కృష్ణా జిల్లాలకు విజయవాడ కేంద్రంగా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు తిరుపతి కేంద్రంగా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు అనంతపురం కేంద్రంగా రీజనల్ హబ్స్ పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారే ఉన్నత స్థితి లో ఉన్నారు. ఉద్యోగం చేయడం కాదు... ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి రావాలి.

నెల్లూరు జిల్లా అభివృద్ధి బాధ్యత నాది :నెల్లూరు జిల్లాలో తరతరాలుగా పేదరికంలోనే యానాదులు మగ్గుతున్నారు. వారిని ఆదుకుంటాం. సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తాం. శ్రీ సిటీ ఇక్కడే ఉంది. రూ. 5 వేల కోట్ల వ్యయంతో ఎల్ జీ వస్తోంది. 10 వేల ఉద్యోగాలు కల్పిస్తారు. సీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారుచేస్తాం. శ్రీశైలం నుంచి నీటిని ముందుగా సీమకు ఇచ్చింది ఎన్టీఆరే. సోమశిల , కందలేరుకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం.

సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు :రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16,347 టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. జూన్ నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270 సేవలు అందిస్తున్నాం. వాటిని 1000కి పెంచుతాం.

బంగారు కుటుంబానికి ఎంపికైన జ్ఞానమ్మ మాట్లాడుతూ :నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్లి మమ్మల్ని పోషిస్తున్నారు. కూలీకెళ్లని రోజున యాచించి పూట గడుపుకుంటాము. ఉండటానికి ఇల్లు లేదు. ఎవర్నైనా అప్పు అడిగితే మీకు ఏముందని తిరిగి అప్పు ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. నా పిల్లల్ని చదివించుకోవాలని నా కోరిక. నేను, నా భర్త చదువుకోలేదు. మాకు ఇల్లు కట్టించండి.

సీఎం: జ్ఞానమ్మ నలుగురు బిడ్డలను ఆస్తిగా భావించాలి. ఆ నలుగురిని చదివిస్తే భవిష్యత్తులో బాగా రానిస్తారు. జ్ఞానమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తాం. మౌలిక వసతులైన నీరు, విద్యుత్, గ్యాస్, మరుగుదొడ్డి ఏర్పాటు చేస్తాం. నలుగురి పిల్లలకు కలిపి మొత్తం రూ. 4 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేస్తాం.

మార్గదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ :నా చిన్నతనంలో మా నాన్న చనిపోతే మా అమ్మ కూరగాయలు అమ్మి నన్ను చదివించారు. పేదింటి కష్టాలు ఎలా ఉంటాయో నేను ప్రత్యక్షంగా చూశాను. 2020 విజన్ ద్వారా చాలా మంది జీవితాలు మారాయి. మర్రిపాడులో సాహో ఫౌండేషన్ ద్వారా 190 మంది తల్లి, తండ్రి లేని పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాం. జ్ఞానమ్మ నలుగురు పిల్లలను చదివించే బాధ్యత నేను తీసుకుంటాను.

భక్తుల ప్రాణాలతో ఆటలు... సింహాచలంలో చందనోత్సవాన్ని చిల్లరగా చూశారు !

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులేనా? ఇది కచ్చితంగా విచారణకు, చర్యలకు అర్హమైన వ్యవహారం.

2023లో ఇదే చందనోత్సవం సందర్భంగా ఏర్పాట్లలో అసమర్థతను నిలదీసినవారు ఎవరు? అప్పుడూ ఈవో త్రినాథరావే. భక్తుల శరీరాలపై దుమ్ము చిందినప్పుడు కూడా మార్పు జరగలేదు. ఈసారి ఏమైపోతుందోనని ముందే ఊహించిన త్రినాథరావు విదేశాల బాట పట్టినట్లు తెలుస్తోంది. ఇదంతా చూస్తుంటే ‘చాలా ముందే తెలిసినా, గద్దెల మీద కూర్చున్నవారు కళ్లుమూసుకుని తిరిగారు’ అన్న అనుమానం తట్టిపడుతోంది.

చివరకు దేవుడికి సేవ చేస్తానని వచ్చిన భక్తులు గోడ కూలి ప్రాణాలు కోల్పోయారు. ఎవరి బాధ్యత ఇది? ఎవరికైనా లాభం కోసం నిత్యం పూజలు, హోమాలు చేస్తే భక్తుల రక్షణ మాత్రం ప్రభుత్వ అధికారుల పని కాదా? ఏటా ఏర్పాట్లలో గందరగోళం, ప్రజల ఇబ్బందులు, విమర్శలు వచ్చినా సరే ఈసారి తలపెట్టే ప్రయత్నం మాత్రం కనబడలేదు. గతంలో విమర్శలు ఎదుర్కొన్న త్రినాథరావే మళ్లీ ఈవోగా ఉండటం, కానీ ఈసారి ఏదైనా జరిగితే తనపై మళ్లొద్దన్న మానసికతతో సెలవుపై వెళ్లిపోవడం... అసలు నైతికంగా సమంజసం కాదు.

ఈ ప్రమాదం సహజంగా జరిగిందని ఊహించుకోవడం మూర?త్వం. ఇది అధికారుల మధ్య ఏకత్వం లేకపోవడం, వ్యవస్థగల విఫలత, కేవలం ఓ పబ్లిక్ ఫంక్షన్‌ను ఆచరణలో పెట్టే సామర్థ్యం లేని ప్రభుత్వ అధికార యంత్రాంగం అపారదృష్టి.

భక్తుల ప్రాణాలు పోయిన తర్వాతే అప్రమత్తమయ్యే పాలనకంటే దుర్దృష్టకరం ఏముంటుంది? దేవాదాయశాఖ ఇప్పుడు స్పందించకపోతే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసహనం మరింత గాఢమవుతుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే.. మరిన్ని ప్రాణాలు పోతాయి. మరిన్ని గోడలు కూలతాయి. మరిన్ని కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోతాయి.

దేవాదాయశాఖలో పాతికేళ్లుగా పేరుకుపోయిన అలసత్వం, ఆర్గనైజేషన్ లోపం, సమన్వయం లేని విధానం.. ఇవన్నీ కలిసి ఈ దుర్ఘటనకు దారితీశాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడుగురు అమాయక భక్తులు కన్నుమూయడం తేలికగా కవర్ చేసుకునే విషయం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం లేచి కూర్చోవాలి. బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మరిన్ని చందనోత్సవాలు కాకుండా మరణోత్సవాలే మిగిలిపోతాయి.

ఇంతటి కీలకమైన ఉత్సవానికి అధికారుల నిర్లక్ష్యం, జవాబుదారీతనపు లోపం ఇలా ప్రాణాల కోతకు దారితీస్తే... ఇక దేవుడే కాపాడాలన్న మాట తప్ప మరొకటి ఉండదు. అధికార యంత్రాంగం దీనిపై బహిరంగంగా స్పందించి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే, ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పూర్తిగా తొలగిపోతుంది. ఇది తేలికగా మరచిపోరాని గుణపాఠం కావాలి.

అమరావతికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు



భీమవరం (జర్నలిస్ట్ ఫైల్): ఐదేళ్ల పాటు రాష్ట్రానికి రాజధాని అనేదే లేకుండా చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయన భీమవరం లో మీడియాతో మాట్లాడుతూ... అమరావతి అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఎవరూ ఊహించని విధంగా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణంలో పూర్తి సహాయం అందిస్తున్నామని చెప్పారు. నిధుల కొరత లేకుండా చూసుకుంటామని పేర్కొన్నారు.

ఇక పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడాన్ని అసంబద్ధమని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడిని రాజకీయంగా వాడుకోవాలని చూస్తుండటం సరికాదని విపక్షాలకు చురకలంటించారు.

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన షెడ్యూల్ ఇలా...

నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. అమరావతిలో చేపట్టే రూ. 49,040 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ముఖ్యంగా హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయాలు, శాసన సభ్యులు, మంత్రులు, అఖిల భారత సర్వీసుల అధికారుల గృహ నిర్మాణాలకు ప్రారంభం పలుకనున్నారు.

అదే విధంగా రక్షణ పరిశోధన సంస్థ, పారిశ్రామిక ప్రమోషన్ సంస్థ, జాతీయ రహదారి సంస్థ, రైల్వే శాఖలకు సంబంధించిన రూ. 57,962 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. నాగాయలంకలో సుమారు రూ. 1,500 కోట్లతో నిర్మించనున్న క్షిపణి పరీక్షా కేంద్రానికి, విశాఖలో నిర్మించనున్న యూనిటీ మాల్‌కు, రూ. 293 కోట్ల వ్యయంతో గుంతకల్ పశ్చిమ నుండి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు.

అదే విధంగా రూ. 3,176 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో అమరావతి వేదికగా వర్చువల్ ద్వారా పాల్గొంటారు. రూ. 254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట – విజయవాడ మూడవ రైల్వే మార్గం, గుంటూరు – గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి – పాణ్యం మార్గాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు

మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయన భీమవరం లో మీడియాతో మాట్లాడుతూ... అమరావతి అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఎవరూ ఊహించని విధంగా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణంలో పూర్తి సహాయం అందిస్తున్నామని చెప్పారు. నిధుల కొరత లేకుండా చూసుకుంటామని పేర్కొన్నారు.

ఇక పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడాన్ని అసంబద్ధమని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడిని రాజకీయంగా వాడుకోవాలని చూస్తుండటం సరికాదని విపక్షాలకు చురకలంటించారు.

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన షెడ్యూల్ ఇలా...

నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. అమరావతిలో చేపట్టే రూ. 49,040 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ముఖ్యంగా హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయాలు, శాసన సభ్యులు, మంత్రులు, అఖిల భారత సర్వీసుల అధికారుల గృహ నిర్మాణాలకు ప్రారంభం పలుకనున్నారు.

అదే విధంగా రక్షణ పరిశోధన సంస్థ, పారిశ్రామిక ప్రమోషన్ సంస్థ, జాతీయ రహదారి సంస్థ, రైల్వే శాఖలకు సంబంధించిన రూ. 57,962 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. నాగాయలంకలో సుమారు రూ. 1,500 కోట్లతో నిర్మించనున్న క్షిపణి పరీక్షా కేంద్రానికి, విశాఖలో నిర్మించనున్న యూనిటీ మాల్‌కు, రూ. 293 కోట్ల వ్యయంతో గుంతకల్ పశ్చిమ నుండి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు.

అదే విధంగా రూ. 3,176 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో అమరావతి వేదికగా వర్చువల్ ద్వారా పాల్గొంటారు. రూ. 254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట – విజయవాడ మూడవ రైల్వే మార్గం, గుంటూరు – గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి – పాణ్యం మార్గాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు.

బాలికల భవిష్యత్ దృష్ట్యా ‘కిశోరి వికాసం’

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ప్రేమ పేరుతో మోసాలు, బాల్యవివాహాల పేరుతో చిన్నారుల జీవితాలతో ఆటలు... ఇటీవలి కాలంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కొందరు గర్భవతులను చేసి పరిగెత్తేస్తే, మరికొందరు బాల్యవివాహాలు జరిపించుకుంటున్నారు. ఈ తరహా ఘటనలకు చెక్ పెట్టేలా, బాలికలకు సరైన అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ‘కిశోరి వికాసం’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది.

వేసవి సెలవులను ఉపయోగించుకుంటూ మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని మహిళా, శిశుసంక్షేమ శాఖ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేయనుంది. విద్య, నైపుణ్యం, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత, ఆన్‌లైన్ భద్రత వంటి 12 ముఖ్యాంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారు. 15 నుంచి 18 ఏళ్ల లోపున్న బాలికలు, 11 నుంచి 14 ఏళ్ల లోపున్న పాఠశాల విడిచిన బాలికలను గుర్తించి వారికి ఈ శిక్షణ కార్యక్రమాలు అందించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయివరకు కమిటీలు ఏర్పాటు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించగా, మహిళా పోలీస్ కన్వీనర్‌గా, అంగన్‌వాడీ టీచర్ డబ్ల్యూసీడీగా వ్యవహరించనున్నారు. వైద్య విభాగం నుంచి ఎంపీ హెచ్‌వో, ఏఎన్ఎంలు ఇందులో భాగం కానుండగా, సభ్యులుగా వీఆర్వోలు, అడ్మిన్ కార్యదర్శులు, డీఆర్‌డీఏ, మెప్మా, పోలీస్, విద్య, ఇంటర్ బోర్డు, ఎస్ఎస్ఏ, నైపుణ్యాభివృద్ధి శాఖ సిబ్బంది ఉంటారు.

ఈ కార్యక్రమంలో రుతుక్రమం నిర్వహణ నుంచి బాల్యవివాహాల వల్ల కలిగే ప్రమాదాలు, పోక్సో చట్ట పరిధిలో రక్షణ, సైబర్ మోసాలు, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ నైపుణ్యాలపై ప్రత్యేక

ప్రధాని సభకు ఎమ్మెల్సీ ఆలపాటి ఆధ్వర్యంలో భారీ జనసందోహం తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వంలో విస్మరించబడిన రాజధాని కలను మళ్లీ బలంగా తీసుకొస్తున్నాం. ఇది ప్రపంచ చరిత్రలో నిలిచే ఘట్టం అవుతుంది. ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.

మోదీ సభకు హాజరవ్వడానికి తెనాలి నుంచి సుమారు 400 బస్సుల్లో 20 వేల మందిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులు, అదనపు సర్వీసులు అందుబాటులోకి తేవాలని సూచించారు.

అలపాటి, బీటీ నాయుడు వ్యాఖ్యలు

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజల చేత నిర్మితమవుతున్న రాజధానే అమరావతి," అని అన్నారు.

ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ... "నేటి సభ చరిత్రాత్మక ఘట్టానికి నాంది. గత ప్రభుత్వ విధ్వంసానికి ప్రజల సమాధానం ఇది," అని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి మైలురాయి అవుతుందన్న విశ్వాసం అధికారుల్లో వ్యక్తమైంది.

సిహెచ్ఓ (ఎంఎల్‌హెచ్‌పి)ల సమస్యలు పరిష్కరించాలి: జెఎసి డిమాండ్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఓ)గా పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ల (ఎంఎల్‌హెచ్‌పి) సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్, వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) డిమాండ్ చేసింది.

ఈ మేరకు జెఎసి ఛైర్మన్ ఏ.వి. నాగేశ్వరరావు, కో ఛైర్మన్ బి.కాంతారావు, కోశాధికారి డి.దయామణి ఓ ప్రకటన విడుదల చేశారు. సిహెచ్ఓల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంఎల్‌హెచ్‌పిల సంఘాలతో చర్చలు జరిపి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

ఎంఎస్‌టి అమలులో విపక్ష : "2022 వరకు ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల మాదిరిగా ఎంఎస్‌టి అమలవుతున్నది. కానీ గత ప్రభుత్వం ఆ విధానాన్ని నిలిపివేయడం వల్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇది న్యాయవిరుద్ధం. కేంద్ర ప్రభుత్వ హ్యూమన్ రిసోర్స్ పాలసీ ప్రకారం అమలు చేయాల్సిన విధానాలను కూడా రాష్ట్రం పాటించడంలేదు" అని ఏ.వి. నాగేశ్వరరావు విమర్శించారు.

అధిక పని భారం - బకాయిలు : కో ఛైర్మన్ బి. కాంతారావు మాట్లాడుతూ, "ఎంఎల్‌హెచ్‌పిలు వేతన పెంపు, హెచ్ఆర్ పాలసీ, ప్రోత్సాహక బకాయిల చెల్లింపు వంటి డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేపట్టారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వారి విధులను నిర్వహించకుండా అదనపు పనిభారాలను మోపుతున్నారు. వారికి కేటాయించిన హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో కాకుండా సమీప ఆసుపత్రుల్లో వివిధ పనులను అప్పగించడం దారుణం" అని అన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి : "వారు చేస్తున్న సమ్మె అనివార్యం. ప్రభుత్వం అవలంబిస్తున్న తీరే దీనికి కారణం. మేము సిహెచ్ఓల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము. ప్రభుత్వం తక్షణమే వారి సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి" అని జెఎసి కోశాధికారి డి. దయామణి స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి ఫలాలు

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో పేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 13వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. నిరుపేదల లబ్ధిదారులకు స్థానిక నేతలతో కలిసి పెన్షన్లు ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ ఒకేసారి నాలుగు వేలకు పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అంతేకాక ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా అనేక వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు నిరుపేదలకు ప్రభుత్వ సహాయంతో మరింత ఆత్మస్థైర్యంగా జీవించగలుగుతున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. అంతేగాక ఈనెల ఒకటో తేదీ నుండి డిసెంబర్ 2023 నుండి 2024 అక్టోబర్ మధ్యన పెన్షన్ పొందుతూ చనిపోయిన భర్తల స్థానంలో భార్యలకు పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకున్నామని ఈరోజు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 89 వేల మందికి స్పోజ్ పెన్షన్లు అందించనున్నామని తెలిపారు. రోజు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు 98% పెన్షన్ పంపిణీ జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకురి శీను, చిన్న బుజ్జి, చల్ల ఆంజనేయ ప్రసాద్, చైతన్య, మీరా, బాజీ, నజీర్, సత్యం, చౌదరి శీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనకు గుంటూరు మున్సిపల్ సిబ్బంది సిద్ధం

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : ఈ నెల 2న అమరావతిలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, సభా ప్రాంగణం పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలను గుంటూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా చేపట్టిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు (ఐఏఎస్) తెలిపారు.

బుధవారం అమరావతిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్‌సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ప్రధాని పర్యటన ముగిసే వరకు ప్రధాన వేదిక, వివిఐపి వేదిక, కల్చరల్ వేదికల వద్ద ప్రత్యేక పారిశుధ్య బృందాలు పని చేయనున్నాయని వివరించారు. చెత్త సేకరణ కోసం డస్ట్ బిన్లు, డంపర్ బిన్లు, కాంపాక్టర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా.. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు రూ. 400 కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.. నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ. 400 కోట్లతో 192 పనులను చేపట్టి 1246 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు %-% ఇంకా మరమ్మతులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో మా ప్రభుత్వం నిరంతరం శక్తి వంచన లేకుండా పనిచేస్తోంది. రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల

రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగు గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను సీ కేటగిరీ కింద రూ. 600 కోట్లతో అభివృద్ధి చేస్తోన్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులును గత ప్రభుత్వం సకాలంలో మరమ్మతులు పూర్తి చేయడంలో విఫలం కావడంతో నేడు అవి మరింత దారుణంగా దెబ్బతిని భారీ గుంతలుగా రూపాంతరం చెందడం, వాటిలో నీరు చేరడంతో స్థానికంగా ఆయా గ్రామాల ప్రజలు రోడ్లపై ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితులు క్షేత్రస్థాయిలో ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ఆయా భారీ గుంతల రోడ్లను అభివృద్ధి చేసి ప్రజలకు మోక్షం కల్పించాలంటూ ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పలు ప్రతిపాదనలు రావడం జరిగింది.. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని, ఆయా ప్రాంతాల్లో మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా నాబార్డు నిధుల కింద రాష్ట్ర వ్యాప్తంగా 1246 కి.మీ రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు.

పాత్ హోల్ ఫ్రీ పనుల బిల్లులు సీనియార్టీ ప్రాతిపదికన అందజేయాలని నిర్ణయం

రాష్ట్రంలో గతంలో గుంతల రహిత రహదారులే లక్ష్యంగా ఆయా పనులకు విజయవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల త్వరితగతిన ఇవ్వాలని తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకుని, రూ. 100 కోట్లు విడుదల చేయడం జరిగింది.. పాత్ హోల్ ఫ్రీ పనులకు సంబంధించి ఆయా బిల్లులు అప్ లోడ్ చేసిన వారికి, సీనియర్టీ ప్రాతిపదికగా తీసుకుని, ఆయా కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు అందజేయనున్నట్లు మంత్రి తెలియజేశారు.

గత 5 ఏళ్ల పాటు గుంతల - గోతుల రోడ్లతో ఇబ్బందులు పడ్డ రాష్ట్ర ప్రజలకు మెరుగైన రోడ్లను కల్పించాలనే గొప్ప సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. వచ్చే 5 ఏళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లను మరింత మెరుగ్గా అభివృద్ధి చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులకు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో ఆయుష్ రంగంలో మెడికల్ టూరిజానికి మంచి అవకాశాలు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : 2014 నుంచి దేశంలో ఆయుష్ వైద్య సేవల విస్తరణలో నవశకం ప్రారంభమయ్యిందని, ఈ రంగంలో ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకునేందుకు రాష్ట్రాలు ద్విగుణీకృత ప్రయత్నాలు చేయాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆయుష్ రంగ విశిష్టత, సేవల వ్యాప్తి మరియు పెట్టుబడి అవకాశాలపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పూణె సమీపంలోని లోనావాలా వద్ద గురువారంనాడు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు.

ప్రాచీన భారతీయ వైద్య విధానాల విశిష్టతపై అవగాహన కలిగిన ప్రధాని నరేంద్ర మోడీ ఆయుష్ వైద్య విధానాల్ని ప్రోత్సహించడానికి 2014 నుంచి నడుంకట్టారని, దీని వల్ల సత్ఫలితాలొస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. భారతీయ, అల్లోపతి వైద్య విధానాల మేళవింపుతో, సమీకృత ఆసుపత్రుల ఏర్పాటుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రెండిటి మేళవింపుతో రాష్ట్రంలో ఆసుపత్రుల్ని స్థాపించడానికి పెట్టుబడుల సమీకరణతో పాటు మెడికల్ టూరిజంను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాల దృష్ట్యా దీనిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. భారతీయ వైద్య విధానానికి కేరళలో లభిస్తున్న ఆదరణను, తద్వారా కలుగుతున్న ప్రయోజనాల్ని ఆయన ప్రస్తావించారు.

కేంద్రం మద్దతుతో రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవల్ని విస్తృతం చేసి ప్రజలకు భారీ ఎత్తున అందుబాటులోకి తెచ్చే సదవకాశం ఉన్నా 2019-24 కాలంలో అప్పటి ప్రభుత్వం ఈ రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రంగం పట్ల రాష్ట్ర నిరాసక్తత కారణంగా రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, ఇతర రాష్ట్రాలు బాగా లబ్ది పొందాయని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదటి రెండేళ్లలో ఆయుష్ రంగంలో

కేవలం నామ మాత్రంగా నిధులు ఖర్చు చేశారని, ఆఖరు మూడేళ్లలో ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆయుష్ వైద్యులు ఇతర పోస్టుల్లో భారీగా ఖాళీలు ఉండడం వల్ల ఆయుష్ సేవల్ని పూర్తి స్థాయిలో అందించలేకపోతున్నామన్న విషయం సమీక్షా సమావేశాల్లో వెల్లడైందని మంత్రి తెలిపారు. ఈ విధంగా కుదేలైన ఆయుష్ రంగానికి కూటమి ప్రభుత్వం జీవం పోయడానికి కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ సదస్సులో వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల హయాంలో ఆయుష్ రంగానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి కేవలం రూ. 37 కోట్లు మాత్రమే లభించగా, కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరమైన 2024-25కి కేంద్రం నుంచి రూ. 87 కోట్లు తెచ్చుకోగలిగిందని, 2025-26 వార్షిక ప్రణాళిక కింద రూ. 150 కోట్లు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు.

దుర్గమ్మ ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణం విజయవంతం కావాలి

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్): అమరావతి పునఃనిర్మాణ పనులు విజయవంతం కావాలని, ఏపీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం జరిగి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు.

అమరావతిలో శుక్రవారం జరగనున్న పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరవేందుకు విజయవాడ వచ్చిన రామకృష్ణ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రాలతో రామకృష్ణను సత్కరించారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... "ప్రజల రాజధాని అమరావతి పునఃనిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడం గర్వకారణం. మోదీ పర్యటన భవితరాలకు భవిష్యత్తుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. ఎన్డీఏ కూటమి హయాంలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తవాలి. అలాగే, ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావాలి. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని

రంగాల్లో అభివృద్ధి చెందుతుంది," అన్నారు.

"నా తండ్రి ఎన్టీఆర్ కలల రాష్ట్రంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను చూడాలని కోరుకుంటున్నాను. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా, ప్రజల ఆశీస్సులతో 'స్వర్ణాంధ్ర-2047' దిశగా ముందుకు సాగాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమాచనేని శివప్రసాద్, వల్లూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సవాళ్లపై సంసిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వేసవిలో తాగునీటి ఎద్దడిపై మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులతో సమీక్షను గురువారం నిర్వహించారు. తాగునీటి సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక వాటర్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేసి రోజువారీ నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేసి శుద్ధమైన నీటిని ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్వో ప్లాంట్ల పని తీరును క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. పారదర్శకతతో కూడిన ప్రణాళికలు అమలు చేయాలని చెప్పారు. తాగునీటి సమస్య ఎదుర్కొనే ప్రక్రియలో విద్యార్థుల సహకారం తీసుకుందామన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని వినియోగించేలా చర్యలు చేపట్నాలన్నారు. గ్రామ గ్రామానికి ప్రత్యేకమైన సమగ్ర తాగునీటి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఆత్మకూరులో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ గిరిజనులతో మమేకం

(మొదటి పేజీ తరువాయి)

ఆ యువతితో పాటు ఆమె తల్లిదండ్రులు, సోదరుడిని కలసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుస్మిత కుటుంబానికి పూర్తి స్థాయిలో ప్రభుత్వం తరఫున సహాయం అందించాలని కలెక్టర్ ఆనంద్‌కు సీఎం ఆదేశాలు జారీ చేశారు. సుస్మిత తమ్ముడికి వ్యవసాయ అవసరాలకు డ్రోన్ ఇప్పించి ఉపాధి కల్పించాలన్న వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు.

అలాగే సుస్మిత కుమార్తెను గురుకుల పాఠశాలలో చేర్పించాలన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, వారికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో మొదటిదశగా పూర్తిచేసిన 11 మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజ్ పార్కులను నారంపేటలోని కార్యక్రమం వేదికగా వర్చువల్ ద్వారా సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఉపాధి శ్రామికులకు రూ.30 లక్షల బీమా

(మొదటి పేజీ తరువాయి)

డిగ్నిటీ ఆఫ్ లేబర్ అనేది చాలా అవసరం. శ్రామికులే లేకపోతే దేశ నిర్మాణం లేదు. ఓట్ల కోసం నేను ఏ పనీ చేయడం లేదు అని ఆయన అన్నారు.

"పంచాయితీరాజ్ నిధులు ఇప్పుడు మన రాష్ట్రానికి ఆక్సిజన్ అయ్యాయి. గత ఆర్థిక సవత్సరంలో రూ. 10,669 కోట్లు ఖర్చు చేశాం. వేతనాలకు రూ. 6,190 కోట్లు.. మిగిలినది మెటీరియల్ కింద ఖర్చు చేశాం. పల్లె పండుగలో భాగంగా రూ. 377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. 13,500 పశువుల తొట్టెలు రూ. 60.75 కోట్లతో పూర్తి చేయడానికి కారణం శ్రామికులే. రూ. 1800 కోట్లతో 36 వేల ఎస్సీ, ఎస్టీ, ఇతర కాలనీలలో రోడ్లు వేశాం. డోలీ తప్ప ఇంకేం లేని చోటికి కూడా అంబులెన్స్ వెళుతోంది. ఉపాధి శ్రామికుల సంక్షేమం మాకు చాలా ప్రాధాన్యం. ఉపాధి శ్రామికుడు పని ప్రదేశంలో మరణిస్తే చెల్లించే రూ. 50 వేలు ఇప్పుడు రూ. 2 లక్షలకు పెంచాం. ఉపాధి శ్రామికులు ఎండాకాలం ఉదయం 11 లోపు పూర్తి చేయాలి. అవసరం అయితే సాయంత్రం 4 గంటల తర్వాత మళ్లీ చేయాలి. ఉపాధి శ్రామికులకు గ్రామాల్లో ఏఎన్ఎంల సేవలు, వైద్య సదుపాయం ఉంటుంది. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఉపాధి శ్రామికులకు రూ. 3 లక్షల నుంచీ రూ. 30 లక్షల ఉచిత ప్రమాద బీమా ఇవ్వడానికి ఎన్‌బీఐతో ఒప్పందం చేసుకున్నాం. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని మా ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమం ధ్యేయం. పని చేసే వాళ్లు ముందుంటే దేశం వెనుకబడదు. పని చేసేవాళ్లకు అత్యధిక గౌరవం ఇవ్వాలి." అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు

కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ. 600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.

వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టి

తీసుకెళతామన్నారు. గతంలో ఇదే పరిశ్రమలో నాలుగు వేల మందికిపైగా కార్మికులను రెగ్యులైజ్ చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు.

'ఉచిత ఇసుక'తో భవన కార్మికులకు ఆర్థిక భద్రత

గత జగన్ ప్రభుత్వ అసమర్థ కారణంగా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా అప్పులు చేయడంతో, రాష్ట్రం ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యం భవన నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టిసారించి, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు నిత్యమూ ఉపాధి లభించే అవకాశం కలిగిందన్నారు. అనంతరం వీపీటీఎస్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి మంత్రి సవితకు వినతి పత్రమందజేశారు. కూటమి నాయకులు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సంఘ నాయకులు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. అంతకుముందు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ

నిర్వహించారు.

పెన్షన్ల పంపిణీ..

అనంతరం పట్టణంలోని గొల్లపూడి లో మంత్రి సవిత, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. గొల్లపూడి కరకట్టకు ఇరువైపులా ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు.

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మ్లాట్లాతూ, తమది కార్మిక పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ ఇన్చార్జి గాంధీ, ఇతర కూటమి నేతలు, భారీ సంఖ్యలో వీటీపీఎస్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

వరికుంటపాడు మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ వలసలు..!

టిడిపి పార్టీ ప్రవేశపెడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన 75 వైసిపి కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక..!

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పట్ల ఆకర్షితులై టిడిపిలో చేరినట్లు తెలిపిన మూలే వీరారెడ్డి..!

వైసిపి నాయకులకు తెలుగుదేశం కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

వరికుంటపాడు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : వరికుంటపాడు మండలం జి కొండారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మూలే వీరారెడ్డి, ఆయన అనుచర వర్గం సుమారు 75 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలం మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వారి ఒప్పందం మేరకు చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాలను కప్పి వైసిపి నాయకులను సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో వరికుంటపాడు మండలం నా సొంత మండలం అని ఇక్కడ నుండే తిరిగి మళ్లీ చేరికలు జరగడం శుభపరిణామం ఉన్నారు. పార్టీ పట్ల ఆకర్షితులై వచ్చే వారిని స్థానిక నాయకులు ఆహ్వానించాలన్నారు. అందరికీ ప్రాధాన్యత ఉంటుందని ఇందులో సందేహాలు వద్దన్నారు. అదేవిధంగా త్వరలో గండిపాలెంలో భారీగా చేరికలు జరుగుతాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 160 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఇప్పటికే 100 కోట్లు పనులు పూర్తికాగా 60 కోట్ల కు ప్రతిపాదనలు జరిగి పనులు ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి శ్రీ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉదయగిరి నియోజకవర్గంలో నేను కూడా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నట్లు తెలిపారు. సమిష్టిగా కృషి చేసి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. విభేదాలు వీడి ఐక్యమత్య రాగంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వరికుంటపాడు మండలం నాయకత్వాన్ని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కి మూలే వీరారెడ్డి నాయకత్వంలో అనుచర వర్గం మరియు మండల నాయకత్వం పూల వర్షం కురిపిస్తూ భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ బ్యాండ్ మేళం నడుమ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని శాలువాలు పూలమాలలలు గజమాలతో ఘనంగా సన్మానించారు. జై తెలుగుదేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి సభ్యులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుపల్లి వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ రమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసారెడ్డి, మాజీ కన్వీనర్ వెంకయ్య ఉదయగిరి నాయకులు, సిహెచ్ బయన్న ఎస్ కే రియాజ్ ,బొజ్జ నరసింహులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం, డిప్యూటీ సిఎం చొరవ చూపాలి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే .... కేంద్రాన్ని భిక్షం అడగాల్సిన అవసరం లేదు

కాశ్మీర్ లోని పహాల్గా0 ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం.

శవాలతో బీజేపీ రాజకీయం చేయడం తగదు.

అక్రమ మైనింగ్ లో టీడీపీ , వైసిపి ప్రభుత్వాలు వైఖరి ఒకటే..

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వెల్లడి.

గూడూరు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు చొరవ చూపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ మోడీ పర్యటన కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు ,మంత్రులు విజయవాడ చుట్టూ చకోరి పక్షుల్లా నిరీక్షిస్తున్నారని అన్నారు...మోడీ శంకుస్థాపన చేసి పది ఏళ్ళు గడిచి అమరావతి స్మశానంలా మారిందని తెలిపారు...మోడీ దగ్గర చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్ కు ప్రాధాన్యత ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు.. మోడీఅమరావతి కోసం ఆనాడు ఢిల్లీ నుండి నీరు, మట్టి తెచ్చి చంద్రబాబు మొహంపై కొట్టారన్నారు...కొత్త గా ఏర్పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు...ప్రత్యేక హోదా ఇస్తే మోడీని బిక్షం అడగాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు.ప్రత్యేక హోదా విషయంలో మోడీ ని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించండం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.జమ్మూకాశ్మీర్ లోని పహాల్ గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ ఘటన జరిగిన జరిగిన మరుసటి రోజే బీహార్ కి వెళ్లి మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల ప్రచారానికి వెళ్లడం సిగ్గు చేటు అన్నారు...సింధు జలాలను పాక్ కు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు... టెర్రరిజన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వానికి సీపీఐ పార్టీ పూర్తి మద్దతు తెలియజేశామని తెలిపారు...గత వైసీపీ ప్రభుత్వం లో అక్రమ మైనింగ్ చేస్తున్న వారే ఈ టీడీపీ ప్రభుత్వం లో చేస్తున్నారని ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు.అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని క్రిస్ సిటి సెజ్ లో భూములను 2016 , 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు.267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకు తో అధికారులు నష్ట పరిహారం చెల్లించక పోవడం దారుణమన్నారు .ప్రస్తుతం అధికారులు చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు, 2013 లో భూ సేకరణ చట్ట ప్రకారం పట్ట కలిగిన రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తున్నారో , సాగు బడి కల్గిన రైతులకు కూడా అదేవిధంగా పరిహారం చెల్లించాలని చట్టంలో ఉందన్నారు.ఇకనైనా అధికారులు ప్రతి రైతులు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.అదేవిధంగా ప్రతి గ్రామాల దగ్గర సబ్- వేలు ఏర్పాటు చేయడంతో పాటు , పొలాలకు వెళ్లేందుకు రైతులకు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , చిన్నం పెంచలయ్య , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ , వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ షేక్ షేక్షావలి.

పెద్ద దోర్నాల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : పెద్ద దోర్నాల మండలంలోని గంటవానిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతుకానికి గురై మరణించిన కుటుంబాన్ని పరామర్శించి మృతుడు యలకపాటి ఏసు దానం కుటుంబానికి ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్,వైఎస్ఆర్సిపి టియుసి అధ్యక్షులు షేక్ షేక్షావలి.ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ తనకు దేవుడు ఇచ్చిన దాంట్లో పేదలకు సహాయం చేయటంలో మహానందం ఉందని,ఆ భగవంతుని దీవెనలు కుటుంబ పెద్దలు కోల్పోయిన ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని తను ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.ఆర్థికపరంగా ఎలాంటి సమస్యలైనా ఈ కుటుంబానికి ఉంటే ముందు ముందు రోజుల్లో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా తాను ముందుండి అన్ని రకాల తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సర్దార్, విజయ్, వెంకీ,తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వ గురువు బసవన్న జయంతి వేడుకలు

చౌడేపల్లి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : విశ్వ గురువు బసవేశ్వరుని జయంతి వేడుకలను స్థానిక మఠం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్,జంగమ సేవా సంఘం నాయకులు ప్రసంగిస్తూ. హైందవ మతాన్ని వదిలి ప్రత్యేక లింగాయత్ ధర్మాన్ని ఏర్పాటు చేసిన ఘనత బసవేశ్వరుడికి దక్కిందన్నారు. సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవన్న అన్నారు.12వ శతాబ్దంలోనే అనేక సంఘ సంస్కరణలు ఆవిష్కరించాలన్నారు.మనుషులందరూ ఒక్కటే కులాలు ఉపకలాలు లేవని ఆనాడే తేల్చి చెప్పారన్నారు.దేహమే దేవాలయం శ్రమను మించిన సౌందర్యం లేదని చాటి చెప్పారు అన్నారు.అన్నమయ్య,వేమన, వీరబ్రహ్మం,భావాల్లో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుడే కారణమని అన్నారు.అలాంటి వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం సమాజానికే శుభపరిణామం అని.జయంతి వేడుకలను రాష్ట్రమంతా జరిగేలా అధికారికంగా చాటిచెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బసవేశ్వరుడి జీవిత చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తానాదార్ నాగరాజా, డాక్టర్ శివకుమార్, మఠం రవి, శివన్న,మంజు, బాలాజీ,గణేష్,డాక్టర్ అశోక్,ఆనంద,బసవన్న తదితరులు పాల్గొన్నారు. 0007

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హౌజ్ అరెస్ట్ హేయమైన చర్య.

డిసిసి అధ్యక్షులు ఎం.యచ్.ఇనాయతుల్లా

హిందూపురం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలాఅరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏపీసీసీ చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు.ఉద్దండరాయుని పాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించారు.ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా మాట్లాడుతూ ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం ప్రదర్శించడం సిగ్గు చేటు అన్నారు.దీనికి చంద్రబాబు, హెూం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షర్మిలమ్మను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నామని , అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని యం.యచ్.ఇనాయతుల్లా ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు కూటమి ప్రభుత్వము సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరిస్తూ వుందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఎప్పుడు తీసుకొస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇలాంటి హేయమైన చర్యలకు బయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

బోయకొండలో నిత్య అన్నదానానికి విరివిగా విరాళాలు

చౌడేపల్లి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న,అన్నదానానికి భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు.మదనపల్లికి చెందిన మురళి నాయుడు ఆయన సతీమణి గిరి, రూ 1,34,675 లు వెంకట శివారెడ్డి ఆయన సతీమణి పంచరత్నమ్మలు, రూ 50 వేలు బెంగళూరుకు చెందిన గంగప్ప రూ 20000 విరాళాలుగా అందించినట్లు ఆయన తెలిపారు.దాతలకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి,పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అర్చక,అధికార సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న వైస్సార్సీపీ నాయకులు

హిందూపురం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాలులో జరుగుతున్న డా. జాజప్ప కుమార్తె నిశ్చితార్థానికి వైస్సార్సీపీ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి హాజరై కోలోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలోని శ్రీకంఠపురంకు చెందిన వి. గంగాధరప్ప కుమారుడు అనిల్ కుమార్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

మాజీ మంత్రి గల్ల అరుణ కుమారుని ఘనంగా సన్మానించిన జడ్పిటిసి వి.సుచిత్ర కన్నయ్య నాయుడు

ఐరాల మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి సన్మానించిన జడ్పిటిసి సుచిత్ర. కాణిపాకం ఆదివారం బెంగళూరులోని ఓ కార్యక్రమంలో ఏపీ మాజీ మంత్రి గల్లా అరుణ కుమారుని ఐరాల మండలం జడ్పిటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఫ్లవర్ బొకే ఇచ్చి దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష

గూడూరు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష జరిగింది. గూడూరు పట్టణంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ఎస్.కె.ఆర్ , ప్రభుత్వ పాలిటెక్నిక్,డి. ఆర్. డబ్ల్యూ కలశాల తో పాటు జడ్పీ బాలుర పాఠశాల , జడ్పీ బాలికల పాఠశాల కేంద్రాల్లో పరీక్ష జరిగింది.ఐదు కేంద్రాల్లో 1221 మంది విద్యార్థులకు గాను 1037 మంది విద్యార్థులు హాజరైనారు.అందులో బాలురు -652, బాలికలు 385మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవికృష్ణ తెలిపారు.

అందాల పోటీలు - సంస్కృతి కి విరుద్ధం

మహిళలు స్వ శక్తి తో ఎదగాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె .నారాయణ

గూడూరు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : అందాల పోటీలు సంస్కృతికి విరుద్ధమని , మహిళలు స్వశక్తితో పైకి ఎదగాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని బొడ్డు చౌక ప్రాంతంలో ఉన్న లలిత ఎక్స్ క్లూజివ్ అవుట్ లెట్ - కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ను సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా గూడూరు పోటు పాలెం జాతీయ రహదారి వద్ద ఏ. ఐ.టి.యు.సి.ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కావేరి ప్రొడక్ట్స్ షాప్ ప్రతినిధులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు శాలువా , పుష్ప గుచ్చం తో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో మహిళలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అందాల పోటీల పేరుతో మహిళలను విధిల్లోకి తీసుకు రావడం ఎంత వరకు సబబు అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. మహిళల ఆర్థిక స్వాలంభన కోసం ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. ఎంతో పేరు , ప్రఖ్యాతులు కల్గిన లలిత బ్రాండ్ ప్రొడక్ట్స్ ను గూడూరు ప్రజలకు అందిస్తున్న కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు పావని , సునీల్ కుమార్ ను అభినందించారు.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కె.రమణయ్య , డాక్టర్ నిర్మల ,కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ యజమానులు పావని , సునీల్ కుమార్ , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు , సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , చిన్నం పెంచలయ్య , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , సీపీఐ చిల్ల కురు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ.టి.యు.సి.నియోజక వర్గ కార్యదర్శి నారాయణ , శ్రీను , సంధాని, డానియేల్, వెంకటయ్య , ఆటో కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవం పై రాళ్ళు వేయడం బాధాకరం

కంకణాల పెంచల్ నాయుడు

గూడూరు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మన భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప జిల్లాలో వున్న రాయచోటిలో వీరభద్ర స్వామి ఉత్సవం జరుగుతున్నప్పుడు కొంతమంది ముస్లిం సోదరులు రాళ్లు రువ్వినారు అక్కడ నివసిస్తున్న ముస్లిం మత పెద్దలు ఈ దుర్ఘటనను ఎందుకు ఖండించలేక పోవడం మాకు చాలా బాధాకరంగా ఉంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి అక్కడ వుండి ఇక్కడ వచ్చి మా హిందువులను ఎందుకు బాధిస్తున్నారు మేము ఏనాడు ముస్లిం లను మా సోదరులు గా భావించాము కొంత మంది లో హిందువులు మా సోదరులని భావించడం లేదు గల్ఫ్ దేశాలలో వుండి మా భారతదేశానికి వచ్చి మమ్మల్ని బాధ పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది పాకిస్థాన్ కు,ఇండియా కు జరిగిన క్రికెట్ మ్యాచ్ లో ఇండియా పాకిస్థాన్ చేతిలో ఓడిపోయినప్పుడు టెట్ల పేల్చి సంబరాలు చేసుకున్నారు మా హిందువులు ఎంతో బాధపడ్డాము .భారతదేశంలో వున్న ప్రతి ఒక్కరూ భారత్ మాతాకి జై అనే నినాదం చేయాలని భారత్ వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల్ నాయుడు పేర్కొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

డ్వామా పి. డి శ్రీనివాస ప్రసాద్

గూడూరు మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : విధులలో నిర్లక్ష్యం వహించిన, అవినీతికి పాల్పడిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గూడూరు క్లస్టర్ పరిధిలోని 7 మండలాలకు చెందిన ఉపాధి హామీ పథకం సిబ్బందితో పిడి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల వారీగా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫీల్డ్ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు చేపడతాం అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించి , గ్రామాల అభివృద్ధి కోసం పని చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏ.పి.డి వరప్రసాద్ , గూడూరు ఏపీఓ పెంచలయ్య , ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయండి

బిజెపి నేత డాక్టర్ ఏలూరి పిలుపు

పెద్ద దోర్నాల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాజధాని నిర్మాణ పనులకు పునఃశంకుస్థాపన మహోత్సవం సందర్భంగా ఈ నెల 2వ తేదీ అమరావతిలో జరుగు భారత ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన పేర్కొన్నారు.అమరావతిని అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి ఇది నూతన శక్తిని, ప్రేరణను కలిగిస్తుందని,కావున ప్రజలు,పార్టీ కార్యకర్తలు,నాయకులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అమరావతిని వాస్తవిక రాజధానిగా తీర్చిదిద్దడంలో కేంద్రం మద్దతు చాలా కీలకమని అన్నారు.రూ 43 వేల కోట్ల నిధులతో రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడం హర్షణీయమని,భవిష్యత్తులో అమరావతి నగరం దేశంలోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని,తద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలియజేశారు.బీజేపీ పార్టీ అమరావతి,ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని,రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందడుగు వేస్తుందని డా.ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

వావిలాల జీవితం నేడు రాజకీయ నేతలకు ఆదర్శప్రాయం కావాలి

- డొక్కా మాణిక్య వరప్రసాద్

లగుంటూరు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్వాతంత్యసమర యోధులు కీర్తిశేషులు వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని వారి నిడారంబరత, నిజాయితీ, త్యాగ నిరతని నేటి రాజకీయ నేతలు అలవర్చుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ రాత్రి కీ,శే, గోపాలకృష్ణయ్య 22వ వర్ధంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు నాడు నేడు అనే అంశంపై చర్చా గోష్ఠి గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర గాంధీగా తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. నెహ్రూ, గాంధీల ఉదార భావజాలాన్ని సోషలిస్ట్, లౌకిక దృక్పథాన్ని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. తెలుగు ప్రజలు ధనస్వామ్యానికి బలమైన ప్రత్యామ్నాయ రాజకీయాలను కోరుకుంటున్నారని వివరించారు. నేటి రాజకీయాల్లో వావిలాల లాంటి నిజాయితీపరులకు అవకాశం, మద్దతు కల్పించడం లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య తన 13వ ఎటనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, 1952 నుండి వరుసగా స్వల్ప వ్యయంతో శాసన సభ్యునిగా 4 సార్లు ఎన్నికైనారని, జీవితం అంతా పేద ప్రజల అభ్యున్నతి కోసం ,సమాజ పురోగమనం కోసం కృషి చేశారని, నాగార్జునసాగర్ నిర్మాణంలో, గ్రంథాలయ ఉద్యమంలో, తెలుగు భాష అభివృద్ధిలో, మద్యపాన నిషేధ ఉద్యమంలో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో కీలక భూమిక వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. నేడు తెలుగు రాష్ట్రాలలో శాసనసభ్యులు 30 కోట్లకు పైగా వ్యయం చేసి గెలిచిన అనంతరం అత్యధిక అవినీతిపరులుగా మారుతున్నారని, సహజ వనరుల దోచుకుంటున్నారని ఇసుక, మద్యం, గనులు, అధికారుల బదిలీలు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని అన్నారు. మన దేశ లోక్ సభలో 46 శాతం మంది సభ్యులు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు కూడా 79 శాతం క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, 90 శాతం పైగా కోటీశ్వరులు అని దేశంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ వావిలాల సంస్థను పునర్జీవనం చేసి బహుముఖ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. భారతదేశంలో 1937 నుండి 1990 వరకు జరిగిన ఎన్నికలలో ధన ప్రభావం తక్కువగా ఉండేదని, నిజాయితీగల నాయకులు విలువలను ఆచరించే వారని తెలిపారు. 1991 నుండి అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా విద్య, వైద్యం, రాజకీయాలు కార్పొరేటీ కరణ కు ప్రైవేటీకరణలకు మారినాయన్నారు. భారతదేశంలో ఎన్నికలలో ధన ప్రభావం తగ్గించడానికి దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. నాడు విశ్వవిద్యాలయ నుండి కళాశాలల నుండి విద్యార్థులు రాజకీయాలలో ప్రవేశించి బలమైన రాజకీయ నాయకులుగా ఎదిగే వారని నేడు బడా పారిశ్రామికవేత్తలు, బడా కాంట్రాక్టర్లు, వివిధ రకాల మాఫియాలను ప్రోత్సహించేవారు రాజకీయాల్లోకి వస్తున్నారని తద్వారా రాజకీయాలు అవినీతిమయంగా మార్చినారన్నారు. వావిలాల గోపాలకృష్ణయ్య మనవడు వావిలాల సంస్థ సంయుక్త కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది మన్నవ షోడేకర్ ప్రసంగిస్తూ 1989 నుండి 2002 వరకు వావిలాల గారితో పయనించానని ఎందరో దేశ ప్రముఖులతో పరిచయం అయ్యానని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డిఏఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో వావిలాల గోపాలకృష్ణయ్య కీలకమైన పాత్ర పోషించారన్నారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ నేడు ఉన్న శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యని రోల్ మోడల్ గా తీసుకుని కృషి చేయాలన్నారు. నేటి రాజకీయాలలో ఆదర్శప్రా యులకు, నిజాయితీపరులకు స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. డిన్.దీక్షితులు, అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ ఓ. నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. చర్చ గోష్ఠి ప్రారంభించే ముందు వావిలాల గోపాల కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

శ్రీ కంచి కామకోటి పీఠానికి
రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

కంచి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : కంచి కామకోటి పీఠం శ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామిజీ ఆధ్వర్యాన నిర్వహించిన సన్యాస దీక్ష స్వీకరణ-నామకరణ ఉత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.ఈ సందర్భంగా పీఠం తరపున శ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి మహాస్వామీజీ మంత్రిని పట్టుశాలువాతో సత్కరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అభివృద్ధిపథాన ముందుకుసాగాలని ఆశీర్వచనాలు అందజేశారు. కంచి కామకోటి పరంపరలో భాగంగా ఇక నుంచి 71వ కంచి ఉత్తర పీఠాధిపతిగా శ్రీ సత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామిజీ అధికారికంగా కొనసాగనున్న సంగతి తెలిసిందే.

కంభంపాటి అనిల్ కుమార్‌కు
జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

మాచర్ల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు కంభం పాటి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం మాచర్ల పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, బంధువుల మధ్య కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు కూడా అనిల్‌కు శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ, అనిల్ జన్మదిన వేడుకకు హాజరవడం చాలా ఆనందంగా ఉందని అనిల్ యూనియన్‌కి, ఆపదలో ఉన్న పేదవారికి చాలా సహాయ సహకారాలు అందించారని, ఆయన రాబోవు రోజుల్లో ఎంతో అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. కంభంపాటి అనిల్ కుమార్ మాట్లాడుతూ, నా జన్మదిన వేడుకకు జర్నలిస్టులు రావడం చాలా ఆనందంగా ఉందని, శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, జిల్లా నాయకులు పటాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబు, పులుసు శ్రీనివాస రెడ్డి, బాహటం శేషు, మాచర్ల రూబేను పాల్గొన్నారు.

రైతులు మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా
పంటలు సాగు చేసుకోవాలి

- ఏడిఏ మస్తానమ్మ..

నాదెండ్ల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రైతులు తమ భూముల్లో నిర్వహించిన మట్టి ఫలితాలు ఆధారంగా పంటలు సాగు చేసుకోవాలని నరసరావుపేట వ్యవసాయ సహాయ సంచారకులు పి.మస్తానమ్మ అన్నారు. మండలంలోని సాతులూరు గ్రామానికి చెందిన రైతు గడ్డం శివాజీ భూమిలో బుధవారం మట్టి నమూనా సేకరించారు. ఈ సందర్భంగా మస్తానమ్మ మాట్లాడుతూ రైతు సోదరులందరూ తమ భూముల్లో మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాల్లోనే సంపాదించి మట్టిన మోనా చేయించుకోవాలన్నారు. ప్రతి ఏడాది ఒకే భూమిలో ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి సాధించినప్పుడే వ్యవసాయంలో లాభాలు గడిస్తారు అన్నారు. ఈ మట్టి నమూనా పరీక్షలు ఆధారంగా పంటలు సాగు చేసేందుకు నేల అనుకూలంగా ఉంటుందో భూమిలో ఉన్న లోపాలను దీని ద్వారా సరిచేసుకోవచ్చు అన్నారు. ఎరువుల వినియోగం, సూక్ష్మదాసు లోపాలు నివారణ చేయుటకు ఈ మట్టి నమూనా పరీక్షలు ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. 2025 - 26 సంవత్సరానికి పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో మట్టి నమూనా పరీక్షలు చేయాలని ఆదేశించిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శివకుమారి, మండల వ్యవసాయ అధికారి ఏ. హరి ప్రసాదు, ఏ ఈ వోలు రామారావు, వేణుగోపాల్, రైతులు చిన్నబోయిన వెంకట సుబ్బారావు, నర్రా శ్రీనివాసరావు, గడ్డం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిలో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

- సిడిపిఓ శాంతకుమారి

నాదెండ్ల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఇప్పటివరకు అంగన్వాడి కేంద్రాల్లో విద్యను అభ్యసించిన పిల్లలను ఒకటవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సిడిపిఓ శాంతకుమారి అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగన్వాడి ఆయాలకు 16వ తేదీ నుండి ఈ నెల 31వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు ఏ సమస్యలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ వార్డు కిశోర వికాసం, కమిటీలను వేయటం కోసం అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కమిటీలలో మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్‌గా అంగన్వాడీ టీచర్ డబ్ల్యూ సిడిగా బహుళార్థక సాధక ఆరోగ్య కార్యకర్తగా ఎంపీహెచ్ఎల్ గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తగా ఆశా వర్కర్ గ్రామ ఆర్గనైజింగ్ అసిస్టెంట్గా ఈవో ఏ వ్యవహరిస్తారు అన్నారు. ఈ కమిటీ నెలలో మూడుసార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్యవివాహాలు చట్ట రిత్యా జ్ఞానమని అలాగే బాలికలకు ఆరోగ్యము విద్య పోషక ఆహారంపై అవగాహన కల్పించాలన్నారు. జీవన నైపుణ్యాల గురించి వారికి తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు అభ్యున్నతే లక్ష్యం అని వారికి సూచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ డి.నిర్మల, నాదెండ్ల హెడ్ కోటర్ సూపర్వైజర్ కె. నిర్మల కృష్ణమాల, సాతులూరు, కనపర్రు, గణపవరం సెక్టార్ సూపర్వైజర్లు పద్మ, శివకుమారి, జోజమ్మ, విజయ కుమారి, పార్వతి, రమణ, హనుమాయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు, పవన్ నేతృత్వంలో అమరావతి అజరామర అభివృద్ధి

దేశం మొత్తం చూసేలా అమరావతి పునః ప్రారంభ వేడుకలు
హలో ఏపీ-ఛలో అమరావతి పోస్టర్లు విడుదల చేసిన జనసేన శ్రేణులు

గుంటూరు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఐదేళ్ళ వైసీపీ నిరంకుశ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అజరామర అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మే 2 శుక్రవారం నాడు ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో హలో ఏపీ - ఛలో అమరావతి పోస్టర్లను అయన కూటమి నేతలతో కలిసి బుధవారం శ్రీనివాసరావుతోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోదీ సభకు సంభందించి ఆహ్వాన ప్రతులను ప్రజలకు అందించారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ అమరావతి రాజధానిపై వైసీపీ చేసిన విషపూరిత కుట్రలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరన్నారు. రాష్ట్రం కోసం తమ పచ్చటి పంట పొలాలను త్యాగం చేసిన రైతులకు వైసీపీ ప్రభుత్వం క్షణక్షణం నరకం చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతిని ప్రతీ ఆంధ్రుడు గర్వపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ వివిధ స్థాయిల్లో సుమారు లక్ష కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంఖుస్తాపన చేసేందుకు రాష్ట్రానికి రావటం శుభపరిణామమన్నారు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి , ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికేందుకు ప్రజలు అమరావతి తరలిరావాలని ఆళ్ళ హరి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు షేక్ మెహబుబ్ బాషా, కోలా అంజి , వడ్డే సుబ్బారావు, నండూరి స్వామి, పసుపులేటి నరసింహారావు, ఇల్లా శేషు, పట్టంశెట్టి చిట్టీ, పోతురాజు, స్టూడియో బాలాజీ, జక్కా రాఘవులు, పడిసిపోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

నకరికల్లు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : నకరికల్లు మండలం త్రిపురాపురం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి, పోతురాజు స్వామి, పోలేరమ్మ, పాతపాటేశ్వరి, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి, శ్రీ అంకమ్మ తల్లి శ్రీ నీలంపాటి అమ్మవార్ల స్థిర విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరగాయి. ఈ మహోత్సవంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ మేదం ప్రవీణ్ కుమార్ రెడ్డి, షేక్ బాషా, మద్దం సురేష్, అనిల్, అంబారావు, పెనుబోయిన శ్రీనివాసరావు, మునగాల నరసింహారావు, బోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నంది స్కూల్‌కు మాజీ ఉప రాష్ట్రపతి
వెంకయ్య అభినందనలు

గుంటూరు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు 75 శాతం అత్యంత ప్రతిభ కనబర్చారు. నంది స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని ఎన్ స్నేహిత 600 మార్కులకు గాను 588 మార్కులు రావడంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలో బుధవారం మాజీ ఉప రాష్ట్రపతిని నంది స్కూల్ చైర్మన్ కాళహస్తి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యార్థుల ప్రతిభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నంది స్కూల్‌లో వందకు వంద శాతం విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయ మన్నారు. పాఠశాల పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. 2013 నుంచి ఇప్పటి వరకు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ విద్యా సంస్థను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

నేడు కృపా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుటుంబ ఆశీర్వాదపు సభ

గుంటూరు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మే నెల 1వ తేదీన గురువారం సాయంత్రం 6 గంటలకు కుటుంబ ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నట్లు కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ మాథ్యూస్ తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2008 సంవత్సరం నుండి ఈ విధంగా ప్రతి సంవత్సరం మే 1వ తేదీన అనేకమంది కుటుంబాల క్షేమం సంక్షేమం అభివృద్ధి కోసం గుంటూరు మిర్చి యార్డు పక్కన నల్లపాడు రోడ్డు లోని మెట్టు మల్లారెడ్డి పొలములో ప్రత్యేక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో అనేక సమస్యలతో అనారోగ్యంతో బాధపడుతూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ వారికి దేవుడు సాయం చేసే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపుతూ పరిశుద్ధాత్మ దేవుడు వారి జీవితాల్లో అద్భుత కార్యములు చేసే విధంగా ఈ సభలో ఆధ్యాత్మికతతో కూడిన ఆరాధనతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు ఈ సభకు గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విశ్వాసులు కుటుంబాల సమేతంగా పాల్గొని దైవ ఆశీర్వాదములు బ్రదర్ మాథ్యూస్ పిలుపునిచ్చారు. ఈ సభలో పాల్గొనే ప్రజలందరికీ భోజన సౌకర్యంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ హోసన్న, తిమోతి, యెహోషువా పాల్, ప్రేమ్ క్రైస్తవ నాయకులు ఈరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మే లోపు పొగాకు మొత్తం కొనుగోలు చేయాల్సిందే
లేకుంటే ఆందోళన తప్పదు

రైతు సంఘాల సమన్వయ సమితి స్పష్టీకరణ

గుంటూరు, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : పొగాకు కొనుగోలు చేసేంతవరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని రైతు సంఘాల సమన్వయ సమితి స్పష్టం చేసింది. గుంటూరు బ్రాడీపేటలోని పీఎల్ రావు భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించింది. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, అధ్యక్షులు వి. కృష్ణయ్య, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ కొల్లా రాజమోహన్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య, నాయకులు ఎం.హరిబాబు, వై.రాధాకృష్ణమూర్తి, రైతు కూలీ సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావులు మాట్లాడుతూ మే నెలలోపు పొగాకు మొత్తం కొనుగోలు చేయకపోతే రైతులతో భారీ ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. నాణ్యత, తేమశాతం పేరుతో కంపెనీలు పొగాకు కొనుగోలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే దీని బాధ్యతలు తీసుకొని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులు కంపెనీల మాయలో పడి తక్కువ ధరకు అమ్ముకోకుండా గత ఏడాది ఏ విధంగా అయితే కొనుగోలు జరిగిందో అదే పద్ధతిలో కొనుగోలు జరిగే విధంగా ఉండాలని తెలియజేశారు. గత రెండు మాసాల నుంచి రాష్ట్రంలో పొగాకు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో రైతులు దీనస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో పొగాకు సాగు చేయడం జరిగిందని, ఇందులో రెండు రకాల పొగాకును రైతులు పండించగా అందులో బాండ్ల పద్ధతిలో కొనుగోలు చేసే ఒక రకం, బాండ్లు లేకుండా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేసేది రెండవ రకమని తెలిపారు. బాండ్తో కలిగిన పొగాకును కొంతమేరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కానీ బ్లాక్ బర్లీ కొనుగోలు చేయడం పూర్తిగా నిలిపివేయడం జరిగిందని చెప్పారు. ఎకరాకు సుమారు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టగా పొగాకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన వివిధ కంపెనీలు తమకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో రైతు సంఘాలు సమన్వయ సమితి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఉమ్మడిగా ప్రచారం నిర్వహించి పొగాకు రైతును ఆదుకోవాలని సదస్సులు, సమావేశాలు, ధర్నాలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. పొగాకు బోర్డులు, వివిధ కంపెనీలను కలవటం, రాష్ట్ర ప్రభుత్వంకు వినతిపత్రాల రూపంలో తెలియజేసినప్పటికీ ఏమాత్రం స్పందన లేకపోవడంతో చివరకు మే 5వ తేదీన 'చలో సీఎం క్యాంప్ కార్యాలయం' కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29న లాం ఫారంలో పొగాకు కంపెనీలు, రైతులు, రైతు సంఘాలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంయుడు, రాష్ట్ర అధికారులు చర్చలు జరపడం జరిగిందన్నారు. ఈ చర్చల్లో వ్యవసాయ మంత్రి, రాష్ట్ర అధికారులు రాష్ట్రంలో ఉన్న పొగాకు మొత్తం తప్పనిసరిగా కొనుగోలు చేయాలని చెప్పడంతో కంపెనీలు కూడా అందుకు సుముఖత వ్యక్తం చేయడం. జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం ఏర్పాటు పలు అంశాలపై చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. పొగాకు మొత్తం కొనుగోలు చేసే వరకు ఉద్యమం కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాల నాయకులు వచ్చల శివాజీ, కొల్లి రంగారెడ్డి, కంచుమాటి అజయ్, ప్రొఫెసర్ ఎం. వేణుగోపాలరావు, బాపట్ల జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య, కె. రామకోటేశ్వరావు, ప్రకాశం జిల్లా నాయకులు జె. జయంతి బాబు, ఎంవీ జగన్నాథం, కె. విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

'కింగ్‌డమ్' చిత్రం నుండి మొదటి గీతం
'హృదయం లోపల' ప్రోమో విడుదల

'కింగ్‌డమ్' చిత్రం నుండి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మొదటి గీతం 'హృదయం లోపల' ప్రోమో విడుదలైంది. విడుదలైన క్షణాల్లోనే అందరి మనసుని దోచేసింది. కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది. "వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది." అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే.. ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మే 2న విడుదల కానున్న 'హృదయం లోపల' గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రంతో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందించారు. దార్ గై తన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ 'కింగ్‌డమ్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌పై విచారణ

మిర్చి అక్రమాలపై రంగంలోకి మార్కెటింగ్ శాఖ

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరుగుతోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకే ఈ ఎంక్వైరీ జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారుల కమిటీ ఖమ్మం మార్కెట్లో రైతులతో మాట్లాడి మిర్చి కొనుగోళ్లకు సంబంధించి వివరాలు ప్రస్తుతం తెలుసుకుంటున్నారు. ఖరీదుదారులు, ట్రేడర్లకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంతో పాటు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం మార్కెట్లో రేట్ డిఫరెన్షియేట్ పేరుతో జరుగుతున్న దందాపై విచారణను వేగవంతం చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల కమిటీలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి కీలకంగా ఉన్నారు. ఈమె మార్కెటింగ్ శాఖలో రీజనల్ విజిలెన్స్ ఆఫీసర్‌గా కూడా పని చేస్తున్నారు. ఆమెతో పాటు పెద్దపల్లి, వరంగల్ డీఎంవోలు ప్రవీణ్ రెడ్డి, సురేఖ ఖమ్మంలో మకాం వేశారు. మరో రెండు రోజులు ఈ కమిటీ ఖమ్మంలోనే ఉంటుందని తెలుస్తోంది. అయితే జిల్లా మార్కెటింగ్ అధికారులు మాత్రం ఖమ్మంలో మిర్చి అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి సాధారణ తనిఖీల్లో భాగంగానే ఆఫీసర్లు వచ్చారని చెబుతున్నారు.

నకిలీ విత్తనాల అడ్డుకట్టకు సమగ్ర విత్తన చట్టం

రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో నకిలీ, కల్తీ విత్తనాలకు అడ్డుకట్ట పడాలంటే సమగ్ర విత్తన చట్టం అవసరమని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయపడింది. ఫలితంగా నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా ఉంటారని కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నేపథ్యంలోనే తెలంగాణలో సమగ్ర విత్తన చట్టాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రేవంతరెడ్డి ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ రైతుకు భూ భారతి చట్టం, దానిలోని అంశాలను గూర్చి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు, ప్రభుత్వానికి రైతు సంక్షేమ కమిషన్ వారధిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కాగా రైతు కమిషన్ ఏర్పడిన ఆరు నెలల కాలంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. అలాగే మొక్కజొన్న విత్తనోత్పత్తి విషయంలో మల్టీ నేషనల్ కంపెనీలు చేసిన మోసాలను వెలికితీయడమే కాకుండా రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుని, వారికి నష్ట పరిహారం అందించేలా కృషి చేసినట్లు తెలిపారు. అలాగే పసుపు రైతుల సమస్యలను తెలుసుకుని, అందుకు అవసరమైన పసుపు బోర్డు ఏర్పాటులో రైతు సంక్షేమ కమిషన్ కీలకంగా వ్యవహరించిందని చెప్పారు.

విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను నిలిపివేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణలోని విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించే ప్రక్రియ వివాదాస్పదం కావడంతో ఈ వ్యవహారం చివరకు హైకోర్టుకు చేరింది. అన్ని క్యాటగిరీల ఉద్యోగుల సీనియార్టీని సమీక్షించి బీసీ, ఓసీ ఉద్యోగులకు కూడా ఆయా నిష్పత్తి మేరకు పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ తాజాగా పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గోడ శివ వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు, హైకోర్టు గతంలో జారీచేసిన ఉత్తర్వుల మేరకు తెలంగాణలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లోని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన జూన్ 2, 2014 నుంచి ఇచ్చిన పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సమానంగా సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించకపోవడం వల్ల బీసీ, ఓసీ ఉద్యోగులు నష్టపోతున్నారని చెప్పారు. దీనిపై విద్యుత్తుసంస్థల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఇప్పటికే రివ్యూ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున పిటిషనర్లకు అనుకూలంగా ఏ విధమైన ఉత్తర్వులనూ జారీ చేయవద్దని కోరారు. ఇరువర్గాల వాదనల విన్న హైకోర్టు ఓసీ, బీసీలకు కూడా పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు వెలువడి ఇప్పటికే ఏడు సంవత్సరాల కాలం అయిపోయిందని గుర్తు చేసింది. ధర్మాసనం 2018లో ఉత్తర్వులు ఇచ్చిందని, దీనిపై దాఖలైన రివ్యూ పిటిషన్ మీద కూడా విచారణ పూర్తిచేసి తుది ఉత్తర్వులను వెలువరించే వరకు అన్ని విద్యుత్తు సంస్థల్లోని సిబ్బందికి ఎలాంటి పదోన్నతులు ఇవ్వరాదని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

కులగణన వ్యతిరేకి జాతీయ కాంగ్రెస్

రాష్ట్ర ప్రభుత్వ కులగణన తప్పుల తడకే: కేంద్ర మంత్రి బండి

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కులగణనపై బుధవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదన్నారు. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కుల గణన నిర్వహించనే లేదన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పారదర్శకత కోసమే వక్ఫ్ చట్టం

వక్ఫ్ బిల్లుపై ఎఐఎంపిఎల్‌బి, ఎఐఎంఐఎంలు నాటకాలు: ఎన్‌వి సుభాష్

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : వక్ఫ్ సవరణ బిల్లుపై ఏఐఎంపిఎల్‌బి, ఏఐఎంఐఎంలు కలిసి చేసే లైట్లు ఆర్పే నిరసన ఒక రాజకీయ నాటకం అని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మరోసారి ముస్లింలను మోసం చేసే ప్రయత్నమే ఇది అన్నారు. తెలంగాణలో ఎంఐఎం పార్టీ, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తలపెట్టిన లైట్లు ఆర్పే నిరసనను బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నిరసన ద్వారా ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు చేసిన ఒక రాజకీయ నాటకంగా భావిస్తున్నామని అన్నారు. పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని వ్యతిరేకించడమంటే రాజ్యాంగ వ్యవస్థను అవమానించడమే అన్నారు. లోక్ సభలో చర్చించి ఆమోదించిన చట్టాన్ని బహిష్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు.

డ్రగ్స్ కంట్రోల్ డిజిగా షా నవాజ్ ఖాసీం

షా నవాజ్ ఖాసీం

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ డైరక్టర్ జనరల్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి షా నవాజ్ ఖాసీం నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. సిఎం కార్యాలయంలో కార్యదర్శిగా వున్న ఖాసీం 2003 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఇంతకు ముందు ఆయన నగర పోలీసు విభాగంలోని తూర్పు మండల డిసిపిగానూ, వక్ఫ్ బోర్డు కార్యదర్శిగానూ, సైబరాబాద్ జాయింట్ సిపిగానూ పనిచేశారు. డ్రగ్స్ కంట్రోల్ బోర్డు డిజిగా నియమితులైన ఖాసీంకు అబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక్కడ వున్న కమలాసన్ రెడ్డి బుధవారం నాడు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఖాసీంకు బాధ్యతలకు అప్పగించారు.

జూన్ 26నుంచి హైదరాబాద్‌లో బోనాలు

గోల్కొండ బోనాల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : గోల్కొండ బోనాలు 2025 సంవత్సరానికి గానుషెడ్యూల్ విడుదలైంది. జూన్ 26 నుంచి హైదరాబాద్ లో బోనాలు ప్రారంభం అవుతాయని జగదాంబిక మహంకాలీ దేవాలయం షెడ్యూల్‌లో పేర్కొంది. తెలంగాణాలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా జరువుతారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ బోనాలకు ప్రభుత్వం ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. సాంప్రదాయం ప్రకారం ప్రతీ ఏడాది ఆషాడమాసం తొలి గురు లేదా ఆదివారంతో ఈ బోనాలు ప్రారం భమవుతాయి. గోల్కొండలోని జగదాంబికా అమ్మవారు తొలి బోనంతో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే ఉత్సవాలు మళ్లీ గోల్కొండలోనే చివరి బోనం తో ముగుస్తాయి. అయితే ఈ ఏడాది ఆషాడమాసం ప్రారంభమైన తర్వాత జూన్ 26 గురువారం తొలి బోనంతో ప్రారంభమై జూలై 24 గురువారం తుది బోనంతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొంది.మొదటి బోనం జగదాంబిక అమ్మవారి ఆలయంలో సమర్పించగా రెండో బోనం బల్కంపేట రేణుక ఎల్లమ్మ గుడిలో, మూడో బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఎత్తుతారు. బోనాల జాతరలో రంగం ప్రత్యేకం. ఈ రంగంలో ఓ మహిళ మట్టికుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. ఈ ఏడాది జూన్ 26 మొదటి పూజ, 29న రెండో పూజ, జులైలో 3న మూడవ పూజ, నాల్గవ పూజ 6, ఐదవ పూజ 10న, ఆరవ పూజ 13న, ఏడవ పూజ 17న, ఏనిమిదో పూజ 20న ,తొమ్మిదవ పూజ 24న నిర్వహించనున్నట్లు తన షెడ్యూల్లో పేర్కొంది.

ఖైదీలకు పదవ తరగతి చదువుకునే అవకాశం

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గల జైళ్లలో శిక్ష పడ్డ ఖైదీలకు దూర విద్యద్వారా పదవ తరగతి చదువుకునేందుకు జైళ్ల శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జైళ్ల శాఖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. జైళ్ల శాఖలో ఇప్పటికే నిరక్ష రాస్యులను అక్షరాస్యులు చేసే థమ్ ఇన్ సైన్ అవుట్ అనే కార్యక్రమం కొనసాగుతుండగా ఇప్పుడు దూర విద్య ద్వారా ఖైదీలకు పదవ తరగతి చదువుకునే అవకాశం కల్పించారు. 2024-2025 సంవత్సరానికిగానూ మొత్తం 108 మంది ఖైదీలు ఇందులో చేరారు. వీరిలో చర్లపల్లి జైలు నుంచి 73 మంది, నిజామా బాద్ జైలు నుంచి 20 మంది, కరీంనగర్ నుంచి ఐదుగురు, మహబూబ్‌నగర్ నుంచి ఇద్దరు, చంచల్‌గూడ మహిళా జైలు నుంచి ఎనిమిది మంది వున్నారు. వ దవ తరగతి చదవి ఖైదీలకు పాఠ్యాంశాలుగా సామాజిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, బిజినెస్ స్టడీస్, ఇంగ్లీష్‌తో పాటు ద్వితీయ భాషగా తెలుగు లేదా ఉర్దూ, హిందీ వుంటుంది.

పాఠ్యాంశాలు తెలు గు, ఇంగ్లీష్, ఉర్దూలలో అందుబాటులో వుం టాయి. చదువుకునే ఖైదీలకు పాఠ్య పుస్తకాలు, ఇతర అవసరమైన వనరులు, గైడ్లు జైళ్ల శాఖ అందుబాటులో వుంచుతుంది. కాగా పరీక్షలు ఈ ఏడాది అక్టోబర్ నెలలో జరుగుతాయి. ఫలితాలు వచ్చే ఏడాది జనవరి నెలలో వెలువడుతాయి. ఉ త్తీర్ణులైన వారికి 2026 ఫిబ్రవరి నెలలో సర్టి ఫికేట్లు అందజేస్తారు. కాగా దీనికి సంబంధించి చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో బుధవారం ఒక కార్యక్రమం జరగగా జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలు చదువులను కొనసాగించవచ్చని తెలిపారు. జైళ్ల శాఖ కల్పించిన ఈ సదుపాయాన్ని ఎకు 3వ మంది ఖైదీలు వాడుకుని, పదవ తరగతి పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఖైదీలు చదువు పట్ల తమకున్న మమకారాన్ని వెలిబుచ్చారు. జైళ్ల శాఖ తమకు కల్పిస్తున్న సౌకర్యాన్ని తాము కచ్చితంగా వినియోగించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సంస్థ తెలుగు రాష్ట్రాల డైరక్టర్ వరంప్రీత్ సింగ్‌తో పాటు జైళ్ల శాఖ ఐజిలు రాజేష్, మురళి బాబు, డిఐజి పంపత్ తదితరులు పాల్గొన్నారు.

కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి మరో ముందడుగు

సౌతాఫ్రికా, తెలంగాణ సంస్థల మధ్య ఒప్పందం: మంత్రి నాగేశ్వరావు

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడింది. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లో బుధవారం సౌతాఫ్రికాకు చెందిన బయోవేస్ట్ ఎనర్జీ మరియు తెలంగాణకు చెందిన ప్రైవేటు సంస్థలకు మధ్య వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా రెన్యువబుల్ ఎనర్జీ 2030 పాలసీకి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి వచ్చే కంపెనీలకు వ్యవసాయశాఖ తమ తోడ్పాటునందిస్తోందన్నారు. దాదాపు 1,500 కోట్ల రూపాయల వ్యయంతో 20 బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. కాగా సౌతాఫ్రికా సంస్థ అందచేసే టెక్నాలజీతో 55 రోజులలో తయారయ్యే బయోగ్యాస్ ను 36 గంటలలో తయారుచేయవచ్చని, ఒక కేజీ వ్యవసాయ



వ్యర్థాల నుండి 800 లీటర్ల బయోగ్యాస్ తయారు చేయవచ్చని తెలిపారు. తెలంగాణ వ్యవసాయశాఖ దగ్గర ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగవుతుందో రైతువారీ అంచనా ఉందని, దీనిని బట్టి ఆయా సంస్థలు ముందుగానే తమకు ఆ పంటకాలంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల పరిమాణాన్ని ఖచ్చితంగా అంచనా వేసే వెసులుబాటు ఉంటుందని తెలియచేశారు. వంట వ్యర్థాలను తగలబెట్టడంవలన, నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, పంటల ఆరోగ్యము కూడా దెబ్బతినడం, ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ దిశగా వ్యర్థాల నుండి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా సహజ వనరుల పరిరక్షణ, ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా రైతులకు పంట వ్యర్థాల నుండి ఆదాయం పొందే మార్గం చూపడం ద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచవచ్చని తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయం: మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : జనాభా లెక్కల్లో భాగంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నార. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కులగణనతో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. దేశచరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే శాస్త్రీయంగా కులగణనను విజయవంతంగా పూర్తిచేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కులగణన లెక్కల ఆధారంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు.కాంగ్రెస్ నిర్వహించిన

కులగణనను ఇంతకాలం అవహేళ్యం చేసిన బీజేపీ ఇప్పుడు దారిలోకి రావడం శుభ పరిణామని..ప్రజాభీష్టానికి లొంగి కులగణనను చేపట్టాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం అదే బాటలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని టీపిసిసి చీఫ్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గింది: మధుయాష్కిగౌడ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గి కులగణన చేపట్టాలని నిర్ణయించడాని స్వాగిస్తున్నామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. దేశంలో 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్‌తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బిసిలకు 42 రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితో కేంద్రం కులగణనకు అంగీకారం: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మన దేశానికి దిక్సూచిగానాడు బెంగాల్ ఉంటే నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు.

ఇది తమ నాయ కుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా, బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబి నెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి

కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

కేంద్ర ప్రభు త్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తా మనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు.

తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమా నతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు.

దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

జాతీయ రహదారులపై కొత్త వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం

28.97 కి.మీ. నిర్మాణానికి రూ.825 కోట్ల వ్యయం

మే 5న పనులకు శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రులు

జర్నలిస్ట్‌ఫైల్ ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే 1 : తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు 44, 65, 163 పరిధిలోని మొత్తం 28.97 కిలోమీటర్ల మేర రూ.825 కోట్లతో అండర్‌పాస్‌లు, కొత్త వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. వచ్చే నెల 5న కేంద్రమంత్రులు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జాతీయ రహదారి44 పరిధిలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుడిహత్నూర్ వద్ద కిలోమీటరు మేర అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. మావల చెక్‌పోస్ట్ వద్ద 1.4 కి.మీ.మేర సర్వీస్ రోడ్డు, రిటైనింగ్ వాల్, సీతాగొంది వద్ద రూ.26.17 కోట్లతో కిలోమీటరు మేర 6 వరుసల అండర్‌పాస్, ఉమ్మడి నిజామాబాద్ పరిధిలోని ముప్కాల్ క్రాస్ రోడ్స్ వద్ద కిలోమీటరు మేర అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. సీఎంసీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు, అండర్‌పాస్, చిట్టాపూర్ జంక్షన్ వద్ద 2.7 కి.మీ. మేర సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్ వద్ద 1.26 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్ నిర్మాణంతో పాటు వల్లూరు, కోమటిపల్లి జంక్షన్ల అభివృద్ధి. 3.45 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి 163పైన ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని అంకుశాపూర్ వద్ద 2.77 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఘట్‌కేసర్ జంక్షన్ వద్ద 1.7 కి.మీ. మేర ఆరు వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడతారు.హైదరాబాద్-విజయవాడ పరిధిలోని జాతీయ రహదారి 65పై ధర్మోజీ గూడ వద్ద ఆరు వరుసల అండర్‌పాస్,సర్వీస్ రోడ్డు నిర్మాణం టేకుమట్ల సమీపంలో జంక్షన్ తొలగింపుతో పాటు ప్రయాణికుల సౌలభ్యంపై దృష్టి సారించనున్నారు.

గ్రూప్-1లో జరిగిన అక్రమాలపై టిజిపిఎస్‌సి ఛైర్మన్‌కు లేఖ రాసిన కేంద్ర మంత్రి బండి

హైదరాబాద్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అక్రమాలు, అవినీతి ఆరోపణలతోపాటు తీవ్రమైన తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి దిగారు. వేలాది మంది అభ్యర్థులు ఆయనను కలిసి గ్రూప్ 1 అక్రమాలపై వినతి పత్రాలు అందజేస్తుండటంతో పాటు ఆ నియామకాలను రద్దు చేయాలని, మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్న నేపథ్యంలో బండి సంజయ్ గ్రూప్ 1 పరీక్షా ఫలితాలపై టిజిపిఎస్‌సి నుండి సమాచారం తెప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్ 1 పరీక్ష, ఫలితాలకు సంబంధించి సమాచారాన్ని వారం రోజుల్లో పంపగలరని కోరుతూ లేఖ రాశారు. అందులో ప్రధానంగా మార్కుల ప్రకటన, నోటిఫికేషన్ ఉల్లంఘన, పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాటుతోపాటు ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు టాప్ ర్యాంకులు రావడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని ఛైర్మన్‌ను కోరారు. మరోవైపు హైకోర్టులో గ్రూప్ 1 కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో టిజిపిఎస్‌సి నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా అవసరమైతే తాను సైతం కేసులో ఇంప్

మేడే వేడుకలో సేవా కార్యక్రమాలు ముదావహం

❍ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) ప్రపంచ కార్మిక దినోత్సవ వేల తెలుగునాడు ఆటో యూనియన్ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

పట్టణంలో తెలుగు నాడు ఆటో యూనియన్ నిర్వహించిన మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుతరైల్వే స్టేషన్ వంతెన సెంటర్లో తెలుగు నాడు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెడ్పి శివరామకృష్ణ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ సేవలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

అదేవిధంగా తెలుగు నాడు ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగు నాడు ఆటో యూనియన్ శివాజీ చౌక్ విభాగం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ సేవలను ఎమ్మెల్సీ ఆలపాటి ప్రారంభించారు. నిర్వాహకులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక చట్టాలను అవగాహనతో వినియోగించుకోండి

❍ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వివేకవర్ధన్

తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) కార్మిక చట్టాల పట్ల అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వివేకవర్ధన్ కార్మికులను ఉద్దేశించి అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక కొత్తపేటలోని భవన నిర్మాణ కార్మికుల సంఘ కార్యాలయంలో కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

తొలుత భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేకవర్ధన్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సులో అసంఘటిత రంగ కార్మికుల చట్టం గురించి వివరించారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక బాధ్యతలు సంక్షేమ అంశాలు, చట్టాల ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో లేబర్ కమిషనర్ డివీ శివప్రసాద్, లేబర్ ఆఫీసర్లు ఎం వినయ్ కుమార్, పీఎం సుభాని, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే వై రాజు, కార్యదర్శి డి నాగరాజు, న్యాయ సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థులకు ఎడ్ సెట్ దరఖాస్తుకి అవకాశం

గుంటూరు నాగార్జున వర్సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ కోర్సులో ప్రవేశం కొరకు నిర్వహిస్తున్న ఎడ్ సెట్ 2025 కు దరఖాస్తు చేసుకోవడానికి బీటెక్ విద్యార్థులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు ఎ పి ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య ఎ వి వి ఎస్ స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల నుండి వచ్చిన విన్నపాలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకు వెళ్ళామని వారి ఆదేశాల మేరకు ఎ పి ఎడ్ సెట్ 2025 ప్రవేశ పరీక్షకు బీటెక్ విద్యార్థులు మ్యాథమెటిక్స్ ఫిజికల్ సైన్స్ మేధదాలజీలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా మే 14 వరకు కు దరఖాస్తు చేసుకోవచ్చని ఆచార్య స్వామి తెలిపారు. ఏపీ ఎడ్ సెట్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఏ పి ఎడ్ సెట్ వెబ్ సైట్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే నసీర్

❍ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఏపీలో క్రీడా పాలసీ

❍ అన్ని ఉద్యోగాల్లో క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అభినందనీయం

❍ బిఆర్ స్టేడియం అభివృద్ధికి వంద కోట్లు

❍ బీఆర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : క్రీడలు వ్యాయామానికే కాదని కెరీర్ కు మార్గదర్శకంగా కూడా నిలుస్తాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గత ప్రభుత్వంలో సమ్మక్ కోచింగ్ క్యాంపులకు పే అండ్ ప్లే విధానాన్ని అమలు చేశారని, ప్రస్తుతం 20 రకాల ఈవెంట్లకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంపును ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపు ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు క్రీడా నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో క్రీడా పాలసీ తీసుకొచ్చారని తెలిపారు. క్రీడా రంగలో నైపుణ్యం సాధించిన వారికి 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధానిలో అంతర్జాతీయ క్రీడా మైదానం నిర్మాణంతోపాటు గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధికి రూ. 100 కోట్ల నిధులతో అభివృద్ధి చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా 20 రకాల క్రీడల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. తద్వారా శిక్షణ అనంతరం కూడా ఆయా క్రీడల్లో యువత ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 3 శాతం రిజర్వేషన్ ద్వారా క్రీడా రంగానికి ఉజ్వల భవిష్యత్తు రానుందని చెప్పారు. బీఆర్ స్టేడియంలో సమ్మర్ క్యాంపు చేపట్టిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అభినందనలు చెప్పారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఏ రంగంలో ఆసక్తిగా ఉన్నారో గుర్తించాలని సూచించారు. అప్పుడు వాటిలోశిక్షణ అందిస్తే వారు ఉన్నతంగా రాణిస్తారని సూచించారు. సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతి సంవత్సరం ఈ సమ్మర్ క్యాంపులు ద్వారా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని, ఇప్పుడు కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. ఇది దేశ చరిత్రలోనే ఒక గొప్ప అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ నరసింహారెడ్డి, గుంటూరు డిస్ట్రిక్ ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రావు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మీ రావాలి, ఇర్రి సాయి, అఫ్రోజ్ ఖాన్, వెంకటేశ్వరరావు, యాజ్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం టీడీపీ-జనసేన సమన్వయ కమిటీ భేటీ

❍ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కలిసి పని చేస్తాం: బొలిశెట్టి, బాబ్జి

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ-జనసేన పార్టీలు సమన్వయంతో పనిచేస్తాయని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ ఇన్‌చార్జి వలవల బాబ్జిలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో టీడీపీ-జనసేన కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్, జనసేన నాయకులు కె.కె. సత్యనారాయణ, చక్రవర్తి హాజరయ్యారు. బొలిశెట్టి శ్రీనివాస్, వలవల బాబ్జిలు ఎటువంటి విభేదాలు లేకుండా ఒకే లక్ష్యంతో ప్రజా సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. "తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన కూటమి శ్రద్ధగా పనిచేస్తోంది. ప్రజల సమస్యలు పరిష్కరించడం, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం మా ముందున్న ప్రధాన లక్ష్యాలు. కూటమి పార్టీలు పరస్పర సహకారంతో విజయవంతంగా పాలన కొనసాగిస్తాయి" అని తెలిపారు.

కమిటీ భేటీలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. కూటమి మద్దతుతో గెలిచిన ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టనున్నారని నేతలు వివరించారు.

ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

❍ టీఎన్‌టీయూసీ , కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, ఎయిమ్స్ ఎంట్రన్స్ వద్ద వేడుకలు

మంగళగిరి, మే 01(జర్నలిస్ట్ ఫైల్): అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను మంగళగిరిలో గురువారం ఘనంగా నిర్వహించారు. టీఎన్‌టీయూసీ కార్మిక పరిషత్ ఆధర్యంలో మంగళగిరి కొత్త బస్టాండ్, ఎయిమ్స్ ఎంట్రన్స్ వద్ద మేడే వేడుకలను నిర్వహించారు. జెండావిష్కరణ చేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్య అతిథిగా గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ.... పారిశ్రామికరణ నేపథ్యంలో కార్మికులకు 8 గంటల పనిదినం కోసం 1886లో చికాగో నగరంలో సమావేశం ఏర్పాటు చేసుకుంటే పోలీసు యంత్రాంగం జరిపిన కాల్పులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ,ఆ సంఘటన ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దీంతో మే 1న కార్మికుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్ణయించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని తెలిపారు. మే డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, నియోజకవర్గ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, ఏపీ ఎస్ సి ఆర్ టి సి గుంటూరు జిల్లా కార్యదర్శి మండల రాజేష్, జిల్లా నాయకులు వరప్రసాద్, డిపో అధ్యక్షులు కే రవి ,జై బాబు, డిపో సంయుక్త కార్యదర్శి ఎం వి గురవయ్య, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు గౌడ్,తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు సి నాయకులు చింత వెంకటేశ్వరావు, పూడి రమణ, జాన్ బాబు,ఎడ్లూరి చిరంజీవి, మరియు టిఎన్టియుసి నాయకులు పి అజయ్ కుమార్, ఎస్ కే రఫీ, జి రాకేష్, ఎస్ కే జిలాని, డి నవీన్ టిడిపి నాయకులు సుబ్రమణ్యం తదితర పాల్గొన్నారు.

శవ రాజకీయాలకు పాల్పడడం సిగ్గు చేటు

కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్): జగన్ శవ రాజకీయాలతో చంద్రబాబు సర్కారును భ్రష్టు పట్టించి తన పాలనలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకుని ప్రజాభిమానం పొందేందుకు సింహాచలం ఘటనకు సిఎం చంద్రబాబు ను బాద్యుడిగా చిత్రీకరించడం సిగ్గు చేటని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంఘం డైరీ మాజీ చైర్మన్ కొల్లా. వీరయ్య చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలదిగా భక్తులు పాల్గొనే చందనోత్సవం లో ప్రమాదవశాత్తు కొత్తగా నిర్మించిన గోడ కూలడం తప్ప మిగిలిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగినట్లు తెలుస్తోందన్నారు. ఇంజనీరింగ్ విభాగం వైఫల్యంతో బాటు గంటల కొద్దీ కురిసిన భారీ వర్షం కారణంగా జరిగిన పెను ప్రమాదం అన్నారు. జగన్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం పెంచమండం తప్పు కాదు కానీ కోటి రూపాయలు తాము అధికారం లోకి వచ్చాక ఇస్తామని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదం గా ఉన్నాయన్నారు.

అమరావతి సభకు గుంటూరు పశ్చిమ నుంచి భారీ జనసంద్రం

❍ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రుల కలల రాజధాని అమరావతి సభకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి వేలాది మందితో తరలి వెళ్లబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవి చంద్ర యాదవ్ సన్నాహక సమావేశం నిర్వహించి, జనసమీకరణ, సదుపాయల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజధానుల కంటే మిన్నగా అమరావతి నిర్మితం కాబోతుందని, ఈ బృహత్ కార్యక్రమంకు భారీ ఎత్తున 5 లక్షల మంది ప్రజలు తరలిరాబోతున్నారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి 30 వేల మందితో అమరావతి కార్యక్రమంకు తరలి వెళ్లబోతున్నామని, ఈ పునః ప్రారంభ కార్యక్రమమును విజయవంతం చేయటానికీ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం, కూటమి పార్టీలు సమన్వయంతో విజయవంతం చేయబోతున్నామని, సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బస్సులు అన్న పానీయాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం వారు చేసిన కేసులు మాఫీ కోసం ఢిల్లీ చుట్టు ప్రదక్షణాలు చేసేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి రాష్ట్రానికి వేలాది కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని, చంద్రబాబు కృషి, నరేంద్ర మోడీ సహకారంతో రాబోయే 10 ఏళ్ల తర్వాత భారతదేశం లోనే అమరావతి నెంబర్ వన్ రాజధానిగా నిలబడుతున్న అందులో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.

ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ, గుంటూరు నగరం నుండి సుమారు 60 వేలకు మందికి పైగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నాము. వేసవి దృష్ట్యా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తున్నామని,గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిదని,గుంటూరు నగరానికి ఆనుకొని బాహుబలి లాంటి అమరావతి నగరం నిర్మితం కాబోతుందన్నారు. జగన్ రెడ్డి కుట్రల తర్వాత చంద్రబాబు నాయుడు ద్వారా ఈ మహానగరాన్ని నిర్మించబోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు కేంద్రము సహాయ సహకారాలు అందిస్తుందని, అమరావతి ప్రజా రాజధాని కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము ప్రతి ఇంటి నుండి కూడా ఇద్దరు చొప్పున వచ్చి మన ఆకాంక్షను బలంగా ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. రాజధాని లేని రాష్ట్రం వలన గడిచిన ఐదేళ్లలో ప్రజలు ఎన్నో అవమానాలకు గురయ్యారని, తిరిగి ఈ రోజు అమరావతి పనులు ప్రారంభము కావటంతో గర్వంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ముత్తినేని రాజేశ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేశవ్యాప్త కులగణన పట్ల బిసి సంక్షేమసంఘం హర్షం

❍ ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం

తెనాలి ,(జర్నలిస్ట్ ఫైల్): కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయాలన్న నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల, బీసీ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చారు.

స్థానిక వహాబ్ చౌక్ లో గురువారం సాయంత్రం బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కేసన శంకర్రావుల, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఎంతోకాలంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకరరావు కులగణన జరగాలని, అనేక పోరాటాలు చేశారని అన్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి సిద్ధం కావడం హర్షనీయమన్నారు. ఈవిధానం ద్వారా బిసి కులాల వారికి బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీను, జయకృష్ణ, కొడాలి సుబ్రహ్మణ్యం, రాఘవ, పల్లి వంశీ, చెన్నాదుల మురళి, రమేష్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం నేపథ్యంలో భర్తను హతమార్చిన భార్య

తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) అక్రమ సంబంధం నేపథ్యంలో భర్త అడ్డుగా ఉన్నాడని, ఆభార్య, ప్రియుడితో కలిసి,పథకం ప్రకారం భర్తను హతమార్చిన ఉదంతమిది.

ఈనెల 26వ తేదీ సాయంత్రం మల్లెపాడు శివారు ఏలగుంట చెరువులో హత్యకు గురైన గండికోట వెంకట మణి పృథ్వీరాజ్ ను, అక్రమ సంబంధం నేపథ్యంలో భార్య తన ప్రియుడితో కలిసి హత్య చేసినట్లు త్రీటౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు పేర్కొన్నారు,

స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ. ఎస్ రమేష్ బాబు కేసు దర్యాప్తు వివరాలను వెల్లడించారు. మృతుడి తండ్రి గండికోట అంకమ్మరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నేపథ్యంలో, హత్యకు గురైన గండికోట వెంకట మణి పృథ్వీరాజ్, భార్య వెంకటలక్ష్మికి, పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గోవిందు కోటేశ్వరరావు అలియాస్ కత్తి,తో ఉన్న అక్రమ సంబంధం నేపథ్యంలో పథకం ప్రకారం హత్య చేసినట్లు సి ఐ రమేష్ బాబు వివరించారు. ముద్దాయిలు గోవిందు కోటేశ్వరరావు గండికోట వెంకటలక్ష్మిలను మీడియా ముందు ప్రవేశపెట్టిన సి ఐ.రమేష్ బాబు కేసు పూర్వపరాలు వివరించారు.మొదటి భర్తను కోల్పోయిన వెంకటలక్ష్మి, మణి పృథ్వీరాజ్ ను ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. ఈ క్రమంలో బెంగళూరులో కూలి పనులు చేయడానికి వెళ్లిన మణి పృథ్వీరాజ్, వెంకటలక్ష్మి లకు, పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గోవిందు కోటేశ్వరరావుతో, బెంగుళూరులో పరిచయం ఏర్పడింది. ఆక్రమంలొ గోవిందు కోటేశ్వరావు తో అక్రమ సంబంధం పెట్టుకున్న వెంకటలక్ష్మి తన భర్తకు అనుమానం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రియుడు కోటేశ్వరరావుతో, అక్రమ సంబంద కొనసాగిస్తుంది.

భార్య వెంకట లక్ష్మి ప్రవర్తన నచ్చక, తెనాలి వచ్చి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న,పృద్వీరాజ్ వద్దకు మరలా వచ్చిన వెంకట లక్ష్మి, కోటేశ్వరరావు తనకు అన్న అని, భర్తకు పరిచయం చేసింది. ఫోను ద్వారా వారివురి మధ్య పరిచయాన్ని పెంచి, కోటేశ్వరరావుతో తన అక్రమ సంబంధం కొనసాగిస్తుంది.

ప్రియుడు కోటేశ్వరరావుతో ఫోన్ రాయభారాలు సాగిస్తున్న వెంకట లక్ష్మి, భర్త అడ్డు తొలగించుకునే నిర్ణయానికి వచ్చి, ప్రియుడు కోటేశ్వరరావుతో, భర్త హత్యకు చేసిన,కుట్ర క్రమంలోనే, పృద్వీరాజ్ హత్య జరిగిందని సి ఐ రమేష్ బాబు దర్యాప్తు వివరాలు తెలిపారు.

అనుమానాస్పద హత్య కేసును, ఎంతో చాకచక్యంగా చేధించిన, సి ఐ. రమేష్ బాబు త్రీ టౌన్ పోలీసులు పి మురళి కే బాబురావు ఎస్ జైకర్ లు,ఎస్సీ సతీష్ కుమార్, డీఎస్పీ జనార్దన్ రావుల నుండి ప్రశంసలందుకున్నారు.

ఏ ఎన్ ఎం మృతి

కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):మండల కేంద్రం అయిన కాకుమాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో ఏ ఎన్ ఎం గడ్డిపాటి. రాజమణి మృతి చెందినట్లు వైద్యులు డా.స్వర్ణ.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు సంబంధించి ఏ ఎన్ ఎం కుటుంబ సభ్యులకు వైద్యాధికారి డా.స్వర్ణ.రాజశేఖర్ ద్వారా 25 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

ఆయనో రాజకీయ రాబంధు : జగన్ పై మంత్రి సవిత ఫైర్

- సింహాచలం ఘటన బాధాకరం...
- పగోళ్లకు కూడా ఈ కష్టం రాకూడదు...
- బాధితులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు
- ప్రమాదంపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- బాధితులకు ఓదార్పు పేరుతో జగన్ శవ రాజకీయాలు
- ఆయన హయాంలో ఎన్ని ఘటనలు జరిగినా స్పందించలేదు
- బాధిత కుటుంబాలకు అండగా నిలవలేదు : మంత్రి సవిత

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): జగనో రాజకీయ రాబంధు అని, శవ రాజకీయాలతోనే ఆయన రాజకీయ జీవితం సాగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సింహాచలం ప్రమాదం చాలా బాధాకరమని, గోడ కూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో గుండె తరుక్కుపోతోందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. పగోళ్లకు కూడా ఈ కష్టం రాకూడదని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని వెల్లడించారు. ఇప్పటికే మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సీఎం చంద్రబాబు ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. అలాగే, మృతుల కుటుంబాల్లోని ఒకరికి దేవాదాయ శాఖలోని దేవాలయాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మరణించిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రకటించిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తమ మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయులు, అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ ఎం. భరత్, దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు ఘటనా స్థలానికి వెళ్లారన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని, ఇప్పటికే ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. నివేదిక రాగానే, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

ఆనాడెందుకు పరామర్శించలేదు..?

ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం జగన్ కు అలవాటైపోయిందని, రాజకీయ రాబంధులా మారాడని మంత్రి సవిత మండిపడ్డారు. సింహాచలంలో ఘటనకెళ్లి, బాధితులను ఓదార్చడం మానేసి, శవ రాజకీయాలకు తెరతీశాడన్నారు. సొంత జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 40 మందికి మంది జల సమాధయ్యారని, పశువులు కొట్టుకుపోయాయని, వందలాది గ్రామాలు నీట మునిగాయని అన్నారు. ఇంత నష్టం జరిగినా...తీరిగ్గా వారం రోజుల పోయిన తరవాత వచ్చి, అంతా చూసుకుంటానని చెప్పి రూపాయి కూడా ఇవ్వకుండా ముఖం చాటేసిన ప్రబుద్ధుడు జగన్ అని అన్నారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 112 మంది మృతి చెందితే, వారి కుటుంబాలకు జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.

కల్తీ మద్యం ఘటనలో 27 మంది చనిపోయినప్పుడుగాని, విశాఖపట్నం హిందూస్తాన్ షిప్ యార్డులో క్రెయిన్ కూలిన ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోగాని ఆరోజు జగన్ కు స్పందించలేదన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ ఘటనలో బాధిత కుటుంబాలకు పైసా కూడా జగన్ ఇవ్వలేదని, కంపెనీ ఇచ్చిన నష్టపరిహారాన్ని తాను ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకున్న ప్రబుద్ధుడు ఆయనని అన్నారు. విజయవాడ వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని చెప్పి ఆయన ముఖం చాటేయ్యలేదా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు.

రాజకీయ ఉనికి కోసమే శవ రాజకీయాలు

తండ్రి శవంతో ఒకసారి, గొడ్డలిపోటు బాబాయ్ హత్యకు గురైతే ఆయన శవంతో ఇంకోసారి రాజకీయాలు చేసి ప్రజల సెంటిమెంట్ తో జగన్ ఆడుకున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. సింహాచలం ఘటనతో మరోసారి శవ రాజకీయాలకు తెరతీశాడన్నారు. దు:ఖంలో ఉన్న బాధితులను ఓదార్చి అండగా ఉంటామని చెప్పకుండా శవ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ జగన్ కు అహంకారం తలకెక్కి ఏ రోజూ రోడ్డు మీదకు రాలేదన్నారు. పొరపాటున వచ్చినా పరదాలు కప్పుకుని తిరిగాడన్నారు. ఏ ఘటనల్లోనూ బాధితులను పరామర్శించలేదన్నారు. ఇప్పుడు తన రాజకీయ ఉనికి కోసం శవ రాజకీయాల కోసం రోడ్డెక్కుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హిందూ సంప్రదాయాలను తూ.చ. తప్పకుండా పాటించే వ్యక్తి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు ఏనాడూ తన సతీమణితో కలిసి పాల్గొనలేదన్నారు. జగన్ హయాంలో హిందూ దేవతల విగ్రహాలను ధ్వంసం చేశారని, అంతర్వేధిలో రథాన్ని దగ్ధం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు.

కార్మికుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని వారి ప్రయోజనాల కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆటోనగర్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా తెనాలి ఆటోనగర్ లొ,టిఎన్ టియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ వివిధ వృత్తుల్లో కొనసాగె కార్మికులు ఆటోనగర్ లొ, ఉన్నారని వారి ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్మికుల ఐక్యత, రక్షణ, ఉన్నతి ఈ మూడు అంశాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మేడే ఉత్సవాలను టిఎన్ టియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు, షేక్ మునీర్, మాలేపాటి వేణు, తాడేపల్లి శివశంకర్, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

- త్రిఫలవృక్షం వద్ద లోకకల్యాణార్థం విశేష కైంకర్యం

శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్) : శ్రీశైల క్షేత్రంలో గురువారం దత్తాత్రేయస్వామివారికి విశేష పూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం కింద నెలకొని ఉన్న దత్తాత్రేయస్వామివారికి లోకకల్యాణం కోసం దేవస్థానం తరఫున ప్రత్యేకంగా ఈ పూజలు జరిగాయి. ప్రతి గురువారం దేవస్థాన సేవగా నిర్వహించే ఈ విశేషకైంకర్యంలో పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేక అర్చనలు చేశారు. పూజా కార్యక్రమానికి ముందుగా మహాగణపతి పూజ నిర్వహించి, అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకం, పూజలతో ఆలయవాతావరణం భక్తిమయంగా మారింది.

త్రిమూర్తులై – బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒక్క రూపంగా అవతరించిన దత్తాత్రేయుడు, త్రిమూర్తి స్వరూపునిగా ప్రసిద్ధి చెందారు. శ్రీశైల క్షేత్రంతో దత్తాత్రేయస్వామివారికి గొప్ప అనుబంధం ఉన్నదని పురాణాలు తెలియజేస్తున్నాయి.

త్రిఫలవృక్షం వద్ద తపస్సు చేసిన దత్తాత్రేయస్వామివారి స్మృతిగా ఆ వృక్షాన్ని "దత్తాత్రేయ వృక్షం"గా భావిస్తారు. కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభుడిగా అవతరించిన దత్తాత్రేయుడు శ్రీశైలంలో చాతుర్మాస్య వ్రతం ఆచరించినట్లు గురుచరిత్ర వెల్లడిస్తుంది.

అలాగే శ్రీపాదవల్లభుడు శ్రీశైల మహిమానాన్ని పలుమార్లు శిష్యులకు వివరిస్తూ శ్రీశైలికే ప్రాధాన్యతనిచ్చారని చెబుతారు. తదుపరి అవతారంగా మహారాష్ట్రలో కరంజనగరంలో నృసింహసరస్వతిగా అవతరించిన దత్తాత్రేయుడు, శ్రీశైల మల్లికార్జునుని మహాశివరాత్రి రోజున దర్శించి సేవ చేశారన్నదీ గురుచరిత్రలో పేర్కొనబడింది.

అఖిలలోకక్షేమం కోసం నృసింహసరస్వతి స్వామి శ్రీశైలంలోని పాతాళగంగలో భౌతికదేహాన్ని త్యజించి, అదృశ్యరూపంగా భక్తులను కాపాడేందుకు ప్రవేశించారని పురాణాలు చెబుతున్నాయి. కదళీవనం వద్ద శిష్యులు చూస్తుండగానే అరటీఆకులతో చేసిన ఆసనంపై కూర్చొని కృష్ణానదిలో ప్రవేశించి ఆ తరువాత అదృశ్యమయ్యారు.

దత్తాత్రేయుని మహిమను పునఃజ్ఞప్తి చేసే ఈ విశేష పూజ కార్యక్రమం భక్తుల భక్తిశ్రద్ధలను మరింత పెంచింది.

హెల్త్ అసిస్టెంట్ల కౌన్సిలింగ్‌లో సీనియారిటీకి ప్రాధాన్యం

- పూర్వపు జిల్లాల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని కమిషనర్ ఆదేశం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్ (మెయిల్) పోస్టుల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహణపై కీలక ఆదేశాలు వెలువడాయి. పూర్వపు 13 జిల్లాల వారీగా రూపొందించిన సీనియారిటీ జాబితాల ఆధారంగా కౌన్సిలింగ్ చేపట్టాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ డీఎంఅండ్‌హెచ్‌ఓలకు స్పష్టం చేశారు.

ఆదేశాలు వాట్సాప్ ద్వారా పంపించినట్లు సమాచారం. సీనియారిటీ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించాలన్న ఏపీ హంస అసోసియేషన్ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

ఉద్యోగులకు న్యాయం, పారదర్శకత

ఈ నిర్ణయంతో ఉద్యోగుల సీనియారిటీ కాపాడబడినట్లే కాక, జిల్లాల వారీగా వారికి సముచితమైన అవకాశాలు లభించనున్నాయి. అలాగే, గతంలో చోటుచేసుకున్న సందేహాలు, వివాదాలకు ఇక తావుండదని అధికారులు పేర్కొన్నారు.

ఏపీ హంస స్పందన

"ఈ నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమంపై అధికారుల నిబద్ధతకు నిదర్శనం. మా విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని సానుకూలంగా స్పందించిన కమిషనర్ గారికి ధన్యవాదాలు," అని ఏపీ హంస అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరవ పాల్ పేర్కొన్నారు.

అమరావతి అభివృద్ధికి మోదీ శ్రీకారం

- లక్ష కోట్ల రూపాయలతో పునఃప్రారంభం - మే 2న ప్రధాని పర్యటన

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : అమరావతిలో మే 2న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు సంబంధించి బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ ముఖ్య వక్తలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ , "మోదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు అమరావతికి వస్తారు. అనంతరం రాజధాని అభివృద్ధి పనులకు పునఃప్రారంభం చేసి, లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇది ఏపీ అభివృద్ధిలో ఓ కీలక మలుపు అవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే దిశగా కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోంది" అని చెప్పారు.

శాశ్వత భవనాలు-మౌలిక సదుపాయాలకు శ్రీకారం

రాజధానిలో శాశ్వత భవనాల నిర్మాణానికి, రోడ్లు, డ్రైనేజీ, విద్యుతీకరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.48 వేల కోట్లు కేటాయించినట్టు వివరించారు. "2019లోనే అమరావతి అభివృద్ధికి కేంద్రం మొదటి విడత నిధులు విడుదల చేయగా, ఇప్పుడు రెండో విడతగా భారీ నిధులతో అభివృద్ధి జోరందుకోనుంది" అని తెలిపారు.

వైసీపీపై విరుచుకుపడిన జయప్రకాష్

పహల్గాం ఉగ్రదాడిపై స్పందించలేని సీఎం జగన్, విశాఖ ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మోదీని 'అంతర్గత ఉగ్రవాది' అన్న షర్మిల వ్యాఖ్యలు ఖండించదగినవే. ఇలాంటి మాటలు పాకిస్తాన్ తరహా శబ్దాలు" అని తీవ్రంగా స్పందించారు. వికేంద్రీకరణ పేరుతో పరిపాలనను తలకిందులు చేసిన వైసీపీ విధానాలను ఎన్డీయే నమ్మదన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో వేగవంతమైన అభివృద్ధి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు మాట్లాడుతూ , "కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు–పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి పటిష్ట బాటలో సాగుతోంది. పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరై మోదీకి ఘన స్వాగతం పలకాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార శాఖ కన్వీనర్ పాలపాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శులు చరకా కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పునర్నిర్మాణం వైసీపీకి చెంపపెట్టు

- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): "ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణం ప్రారంభం అవ్వడం వైసీపీకి చెంపపెట్టు లాంటిదే. నేడు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే రోజు" అని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

"జగన్ రెడ్డికి ధైర్యం ఉంటే ప్రధాని మోదీ వచ్చే సభకు వచ్చి తాను చేసిన తప్పును ప్రజల ముందే ఒప్పుకోవాలి. 2029కి అమరావతిని చూడలేని పరిస్థితి జగన్‌కు తప్పనిసరిగా తలెత్తుతుంది. మూడు రాజధానుల పేరుతో అమరావతిని ముక్కలు చేసిన జగన్ చేసిన మోసాన్ని ప్రజలు మరచిపోలేరు. రైతుల భూములను తాకట్టు పెట్టి సొంత డబ్బులతో రాజధానిని నిర్మిస్తున్నాం. కేంద్రం సహకారంతో నిర్మాణం వేగంగా సాగుతుంది" అన్నారు. "పూర్తయిన తర్వాత అమరావతి దేశంలోనే అగ్రరాజధానిగా నిలుస్తుంది. రూ.70 వేల కోట్ల పనులు అమలవుతున్నాయి. ఇందులో రూ.30 వేల కోట్ల మేర లేబర్ వర్క్ మాత్రమే. 20 వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. 2024%–%29 మధ్యకాలంలో పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు ఫ్లాట్లు, రోడ్లు, ఆధారభూత సదుపాయాలు అందించనున్నాం. అమరావతిలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు ఏర్పడేలా కృషి జరుగుతుంది" అని వివరించారు.

"జగన్ పాలనలో అమరావతి శ్మశానమైందని ఆరోపణలు చేశాడు. కానీ ప్రజల సంకల్పంతో ఆ కలల రాజధానికి తిరిగి జీవం లభిస్తోంది. భూకంపాలు, తుఫానులకూ చెదరని నమ్మకంతో అమరావతిని నిర్మించాం. ఇది ఓ ప్రజల రాజధాని. అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించేదిగా తయారవుతుంది" అన్నారు.

"శ్రీశైలంలో ఏ ప్రాజెక్ట్ పనులకు జగన్ రెడ్డి ఐదు రూపాయలు కూడా కేటాయించలేదు. నేడు డ్యామ్ ప్రమాదంలో ఉందని కేంద్ర డ్యామ్ భద్రతా అథారిటీ వెల్లడించింది. అయినా జగన్‌కు అవి పట్టవు. అమరావతిపై విషం చిమ్మడమే పని. డ్రోన్‌లతో మహిళల వీడియోలు తీశారు, రైతులపై కేసులు పెట్టారు, వారి యాత్రలను అడ్డుకున్నారు. అయినా రాజధాని కోసం వారు పోరాడారు. వారి త్యాగంతో నేడు అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమవుతోంది. సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి" అని పిలుపునిచ్చారు.

ఓటర్ల రిజిస్టర్లు మెరుగుదలకై ఎన్నికల సంఘం మూడు కీలక చర్యలు

- మరణ ధృవీకరణ డేటా ఆన్‌లైన్‌లో పొందేందుకు కొత్త విధానం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ఓటర్ల జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం మూడు కీలక చర్యలను అమలు చేస్తోంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ అధ్యక్షతన, ఎన్నికల కమిషనర్లు డా. అనుప్ చంద్ర పాండే, శ్రీ అరుణ్ గోయెల్ సమక్షంలో 2025 మార్చిలో జరిగిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశంలో ఈ అంశాలు ప్రతిపాదించబడ్డాయి.

మరణ ధృవీకరణ డేటాను ఆన్‌లైన్‌లో పొందడం: జనన–మరణాల నమోదు చట్టం, 1969, మరియు ఎన్నికల నియమాలు, 1960 (2023లో సవరణలు) ప్రకారం, మరణాల ధృవీకరణ డేటాను ఇప్పుడు ఎన్నికల సంఘం సంబంధిత సంస్థల నుంచి ఎలక్ట్రానిక్ విధానంలో పొందనుంది. ఫలితంగా, మరణించిన ఓటర్లను జాబితాల నుంచి సకాలంలో తొలగించేందుకు ఎన్నికల నమోదు అధికారులకు వీలవుతుంది.

బీఎల్వోల వద్ద ప్రామాణిక ఫోటో ఐడీలు ఉండాలి: ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 13%దీ%(2) ప్రకారం నియమితమైన బూత్ స్థాయి అధికారులందరూ (బీఎల్వోలు) ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డులు కలిగి ఉండాల్సిందిగా ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇంటింటి సందర్శనలు చేసేటప్పుడు ప్రజలతో సంబంధాలు మరింత బలోపేతం కావాలన్నదే ఈ ఉద్దేశం.

ఓటర్ సమాచారం మరింత వినియోగదారుల ముఖం: ఓటర్ సమాచార స్లిప్‌లను మరింత ఓటర్–స్నేహపూర్వకంగా తీర్చిదిద్దనున్నారు. ఓటర్లకు తమ పేరు, క్రమ సంఖ్య, పోలింగ్ స్టేషన్ వివరాలను స్పష్టంగా చూపించేలా పెద్ద అక్షరాల్లో వివరాలను ముద్రించాలని నిర్ణయం తీసుకుంది.

ఈ కార్యక్రమాల అమలుతో ఓటింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా మారుతుందని కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయపడుతోంది.

3న ఎస్ఆర్ఎంలో గ్రామీణ మహిళలకు మెషినరీ పంపిణీ

- ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ గా పరిగణించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. మహిళల స్వయం ఆర్థిక స్వావలంబనకు దోహదపడే పథకాల ద్వారా మహిళల్ని ప్రోత్సహించేందుకు నడుం బిగించింది. ఇందులో భాగంగా ఈనెల 3న ఎంపీక చేసుకున్న మహిళలకు వివిధ రకాల మెషినరీని అందించనుంది. మొత్తం రూ.72 లక్షల విలువైన యంత్రాలను మహిళల కోసం సిద్ధం చేసింది. శనివారం సాయంత్రం యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో వీటిని పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు మరియు గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

యూనివర్సిటీలోని ఎంటర్ ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈ ఏడాది సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. తుళ్లూరు, తాడికొండ, తాడేపల్లి, మంగలి, విజయవాడ అర్బన్ మండలాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలాలకు చెందిన 1500 మంది మహిళలకు స్వయం ఆర్థిక స్వావలంబనకు దోహదపడే వివిధ పనుల్లో శిక్షణ అందించారు. ఇందులో సమగ్రంగా శిక్షణ పొందిన మహిళలు అంకుర సంస్థలుగా ఏర్పడ్డారు. వీటిలో 100 అంకుర సంస్థలను ఎంపిక చేసి వీరికి వివిధ రకాల వస్తువుల ఉత్పత్తికి సంబందించిన యంత్రాలను పంపిణీ చేయడానికి యూనివర్సిటీ ఏర్పాట్లు చేసింది. సోలార్ డ్రయ్యర్ యూనిట్లు, రవ్వ మేకింగ్ మెషీన్లు, గ్రైండర్లు, శానిటరీ ప్యాడ్స్ మేకింగ్ మెషీన్లు, బాటిల్ మేకింగ్ మెషీన్లు వంటివి 8 రకాల యంత్ర సామాగ్రి పంపిణీ జేసీ వాటిలో ఉన్నాయి. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గుంటూరు పార్లమెంటు సభ్యులు మరియు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరవుతున్నారు.

ఆర్థిక కష్టం ఉన్నా అర్హుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ పంపిణి

- శ్రమజీవులందరికి 139 వ మేడే దినోత్సవ శుభాకాంక్షలు
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల (జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్రంలో ఆర్థిక కష్టం ఉన్నా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణికి అవసరమైన నిధులు విడుదల చేస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి, పెన్షన్ పథకం ఆద్యుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మతో కలిసి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేసి, మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అలాగే పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం తడకనపల్లెలో జనసేన, బి జె పి నాయకులతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అర్హుల ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల లా ప్రతి నెల 1 వ తేదీన అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తూ వారికీ ఆర్థిక భరోసా అందిస్తున్నారని వివరించారు. వృద్ధులు, వితంతు, ఒంటి మహిళలకు, గీత, నేత, దప్పు కళాకారులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక రోగులకు కూడా పెన్షన్ అందిస్తూ మీకు మేమున్నాం, ఇది మన మంచి ప్రభుత్వం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అవసరమైన అన్ని గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీరు అందిస్థానని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467